



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# పారిశ్రామిక ప్రగతిలో మరో అడుగు

- నేడు ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్
- పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 38 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన
- మెటా, అమెజాన్ వంటి సంస్థలతో ఒప్పందాలు
- రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ల ప్రారంభం
- 45 క్లస్టర్ల అభివృద్ధికి రూ.200 కోట్ల విడుదల

2



*రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా విజయ వాడలో సోమవారం ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026 నిర్వ హిస్తోంది. సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఇప్పటికే 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్న రెండు విడతల్లో కొన్ని నియోజక వర్గాల్లో శంకుస్థాపన చేయగా కొన్నింటిని ప్రారంభించింది. మూడో విడతగా 38 ఎంఎస్ఎంఈ పార్కులను వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు.*

## ఉండవల్లి కొండల్లో మంటలు

- ఘటనపై కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం
- మంటలను అదుపులోకి తెచ్చినట్టు నివేదిక
- స్థానికులు ఆందోళన చెందవద్దన్న అధికారులు

4

## హైబ్రిడ్ మహానాడు

కౌంట్‌డౌన్ 2

## క్లస్టర్లలో మహానాడుకు సర్వం సన్నద్ధం



- ఏర్పాట్లను వేగవంతం చేసిన నాయకులు
- సమన్వయం చేస్తున్న మంత్రులు

*హైబ్రిడ్ విధానంలో మే 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో నిర్వహించే మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. అందుకు సంబంధించిన పనులను మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. క్లస్టర్ల ఇన్‌చార్జిలతో మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతానికి సమన్వయం చేస్తున్నారు. ఆదివారం విశాఖ జిల్లా నక్కపల్లిలో మహానాడు పోస్టర్లను హోంమంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు. నాయకులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి కొండపి నియోజకవర్గంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.*



## శ్రమకు గుర్తింపు.. శ్రామికులకు గౌరవం

- లేబర్ అడ్డాలతో నూతన అధ్యాయం
- కార్మికుల నైపుణ్యాలకు పదును పెట్టేలా స్కిల్ ట్రైనింగ్
- వివాహం నుంచి ప్రసూతి వరకు ఆర్థిక రక్ష
- సేఫ్టీ ఫస్ట్ నినాదంతో పారిశ్రామిక భద్రత
- భవన నిర్మాణ కార్మికులకు కూటమి భరోసా
- ఈఎస్ఐ ఆస్పత్రులలో సరికొత్త డిజిటల్ విప్లవం
- రెక్కల కష్టానికి రక్షణగా ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలన

8

## ‘లేపాక్షి’కి సాంకేతిక హంగులు

- హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం
- ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ రూపకల్పన
- రాష్ట్రస్థాయి నుంచే షోరూమ్‌ల పర్యవేక్షణ
- ఏ రోజుకారోజు స్టాక్, అమ్మకాల నమోదు
- ‘తరంగా’ ఏఐ టూల్‌తో హస్త కళల సమాచారం
- వాట్సాప్‌లోనే హస్త కళలకు ఆర్డర్లు... డోర్ డెలివరీ
- హస్త కళాకారులకు గౌరవప్రద జీవనమే లక్ష్యం: సవిత

7




# ఫేక్ లేనిదే పూట గడవదు!

- జగన్‌రెడ్డి అండ్ కో వక్రబుద్ధి
- విద్యార్థులకు కిట్లపై అబద్ధాలు
- విద్యాశాఖ ప్రకటనను వక్రీకరించిన సైకోలు
- పూర్తిగా నిలిపివేసిందంటూ దుష్ప్రచారం
- పాఠశాలల ప్రారంభం నాటికి పంపిణీ

3




*కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. విద్యాశాఖ ప్రకటనను వక్రీకరిస్తూ దుష్ప్రచారానికి పూనుకుంది. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి కిట్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసకుంటోంది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో కిట్లు పంపిణీ కాస్త ఆల స్యం అవుతుందని నిజాయితీగా అధికారులు ప్రకటిస్తే..దానిని వక్రీకరించి విషప్రచారం చేయడం జగన్‌రెడ్డి వక్రబుద్ధికి మరో నిదర్శనం.*

## తెలుగు సినిమా బతకాలి



*తెలుగు రాష్ట్రాల్లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. విజయవాడలో ఏపీ చలనచిత్ర టెలివిజన్, నాటక అభివృద్ధి సంస్థ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. బాలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, సినీనటుడు సుమన్, ఏపీఎఫ్‌డీసీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సినిమా షూటింగ్‌కు బ్రహ్మాండమైన లొకేషన్లు ఉన్నాయి. మౌలిక సదుపా యాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఒక సినిమా షూటింగ్‌కు అవసరమైన అన్ని అనుమతులు సింగిల్ విండో విధానంలో ఇస్తామని చెప్పారు. మంచి కార్యాచరణతో చలన చిత్ర పరిశ్రమను అన్ని విధాలా కాపాడుకుందామని తెలిపారు.*

- చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలి
- ఏపీఎఫ్‌డీసీ పునరుద్ధరణ ఆనందంగా ఉంది
- సినీ, నాటక, టీవీ రంగానికి కమిటీలో పెద్దపీట
- త్వరలో నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ
- అట్టహాసంగా కార్యవర్గం ప్రమాణస్వీకారం

3


## హత్యా రాజకీయాలపైనే.. వైఎస్ కుటుంబం ఎదిగింది

- ఆనాడు బ్రిటిషర్లకు తొత్తులుగా
- దేశానికే అన్యాయం చేశారు
- జగన్ ప్రమేయం లేకుండా
- పరిటాల, వివేకా హత్యలు జరగవు
- చెల్లికి ఆస్తి ఇవ్వని జగన్‌కు
- వెన్నుపోటు రాజకీయాలపై మాట్లాడే హక్కు లేదు
- మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఘాటు విమర్శలు

6



# నేడు ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్



- పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 38 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన
- మెటా, అమెజాన్ వంటి సంస్థలతో ఒప్పందాలు
- రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ల ప్రారంభం
- 45 క్లస్టర్ల అభివృద్ధికి రూ.200 కోట్ల విడుదల
- ఆర్థిక, పారిశ్రామిక ప్రగతికి సోపానం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తర హా పరిశ్రమల రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేస్తోంది. విజయవాడలో సోమవారం ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026 నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సుకు హాజరై రాష్ట్రంలో 38 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేయనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంఎస్ఎంఈల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్ర మల శాఖ మంత్రి టి.జి.భరత్ సహా పలువురు మంత్రులు, పారి శ్రామిక వేత్తలు సదస్సులో పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,500 మందికి పైగా ఎంఎస్ఎంఈ రంగానికి చెందిన పారిశ్రా మికవేత్తలు, పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు, విధాన కర్తలు, ఆర్థిక




సంస్థలు సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారు. రాష్ట్రంలో ప్లగ్-అండ్-ప్లే పారిశ్రామిక మౌలికవసతులను కల్పించే లక్ష్యంతో ఈ సదస్సు వేదికగా ముఖ్యమంత్రి పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసే లక్ష్యంలో భాగంగా మూడో విడతలో ఈ 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే మొదటి రెండు దశల్లో 100 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపనతో పాటు కొన్ని ప్రారంభమయ్యాయి.

### ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో కుప్పం, మంగళ గిరి, పిఠాపురంలో గ్రామీణ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ ఎక్స్‌టెన్షన్ కేంద్రాలను సీఎం ప్రారంభించనున్నారు. రూ.200 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 45 పారిశ్రామిక క్లస్టర్లలో ఉమ్మడి సౌకర్యాల కేంద్రాల ఏర్పాటుకు నిధులను కూడా ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారు. ఈ సమ్మి ట్‌లో యువతకు, మహిళలకు అవగాహన కల్పించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. మొత్తంగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చేలా అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ప్రణాళిక చేసిన ఈ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026 రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

## వైసీపీకి షాక్!

### మీర్జాపురం నుంచి 100 కుటుంబాలు టీడీపీలో చేరిక



బనగానపల్లి (చైతన్య రథం): వైసీపీకి మరో షాక్ తగిలింది. కొలిమిగుండ్ల మండలం మీర్జాపురం గ్రామానికి చెందిన దాదాపు 100 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. బనగానపల్లి క్యాంప్ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో మాజీ సమితి వైస్ ప్రెసిడెంట్ పోరెడ్డి నారాయణ రెడ్డి, ఆయన కుమారుడు పోరెడ్డి శ్రీరామి రెడ్డి, మాజీ సర్పంచ్ పిసి రామసుబ్బారెడ్డి నేతృత్వంలో వందలాది మంది పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారితో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మీర్జాపురం గ్రామంలో తీవ్రంగా వేధిస్తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ, గత 20 నెలల్లో బనగానపల్లెలో మంత్రి



ఆధ్వర్యంలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో మాత్రమే సాధ్యమని భావించి, ఆయనకు మద్దతుగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు.

# శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డ్

- ఒక్కరోజే 94,758 మందికి దర్శనం
- అభిషేకం సమయంలోనూ అనుమతి
- సాంకేతికతతో భక్తుల రద్దీ పర్యవేక్షణ
- సర్వదర్శనానికి 17 గంటలు కేటాయింపు

తిరుపతి (చైతన్యరథం): తిరుమల శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు నమోదైంది. శుక్రవారం ఒక్కరోజే దాదాపు లక్ష మంది స్వామివారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో శ్రీవారి దర్శనం కోసం.. నిత్యం లక్ష మందికి పైగా వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రికార్డు స్థాయిలో శ్రీవారి దర్శనాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా 94,758 మంది కి స్వామివారి దర్శనం జరిగినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. అయితే సాధారణంగా శుక్రవారం రోజున స్వామి వారికి పూజా కైంకర్యాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో భక్తులకు స్వామివారు దర్శనం ఇచ్చే సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ కూడా శుక్రవారం రోజున అత్యధిక మంది దర్శించుకోవడం గమనార్హం. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని.. టీటీడీ అధికారులు.. శుక్రవారం రోజున ఉదయం



నిర్వహించే శ్రీవారి అభిషేక సేవ సమయంలో కూడా సామాన్య భక్తులను దర్శనానికి అనుమతించారు.

అభిషేకం సమయంలో క్యూలైన్ నిలిపివేయకపోవడంతో అదనంగా మరో 5850 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. దీంతో శుక్రవారం రోజున మొత్తంగా సర్వదర్శనా నికి 17 గంటలకుపైగా సమయాన్ని అధికారులు కేటాయించారు. ఇక



తిరుమలలో భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. మే నెలలో ఒక్కరోజులో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 90 వేలు దాటడం ఇది నాలుగోసారి. ప్రస్తుతం ఎండా కాలం సెలవుల నేపథ్యంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న ప్పటికీ తిరుమల కొండకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది.

# తెలుగు సినిమాను బతికించుకోవాలి

- చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలి
- ఏపీఎఫ్‌డీసీ పునరుద్ధరణ ఆనందంగా ఉంది
- సినీ, నాటక, టీవీ రంగానికి కమిటీలో పెద్దపీట
- త్వరలో నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ
- అట్టహాసంగా కార్యవర్గం ప్రమాణస్వీకారం



విజయవాడ(చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. ఆదివారం విజయ వాడలో ఏపీ చలనచిత్ర టెలివిజన్, నాటక అభివృద్ధి సంస్థ కార్య వర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం విజయవాడలో జరగ్గా నందమూరి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, సినీనటుడు సుమన్ పాల్గొన్నారు. బాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సహకారం అందిస్తున్నారని పేర్కొ న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2017లో ఆంధ్రప్రదేశ్‌లో అంబికా కృష్ణ ఆధ్వర్యంలో ఎఫ్‌డీసీ ఏర్పాటు చేశారన్నారు. రాజ ధాని లేని ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నా.. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ఇక్కడ చలనచిత్ర పరిశ్రమను కూడా అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించా రు. ప్రస్తుతం ఎఫ్‌డీసీ చైర్మన్‌గా భరత్ భూషణ్‌తో కొత్త కమిటీని ఏర్పాటు చేశారని చెప్పారు. రెండు రాష్ట్రాల్లో ఎఫ్‌డీసీలు ఉన్నా అందరూ కలిసే పనిచేస్తారని తెలిపారు. నాడు, నేడు విజయవాడ తెలుగు సినీ పరిశ్రమకు రాజధానిగా ఉంటుందన్నారు. ఏ చిత్రానికైనా 70 శాతం కలెక్షన్లు ఏపీ నుంచి వసూళ్లు అవుతాయని పేర్కొన్నారు. రాజమండ్రి, అరకు, విశాఖపట్నం తదితర ప్రాంతాల లో అనేక సినిమాలు చిత్రీకరణ జరుపుకుంటున్నాయని తెలిపారు.

### సింగిల్ విండో విధానంలో షూటింగ్‌కు అనుమతులు

ప్రతి ప్రాంతంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా షూటింగ్ లు జరిగేలా అనుమతులు ఇస్తున్నారని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌కు బ్రహ్మాండమైన లొకేషన్లు ఉన్నా యని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని చిత్ర పరిశ్రమలోని దర్శక, నిర్మాతలకు సూచించారు. ఇక్కడ కృష్ణానది, దుర్గమ్మ గుడి, అరకు వ్యాలీ, అడవులు, జలపాతాలు ఇలా చాలా.. ఈ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఒక సినిమా షూటిం గ్‌కు అవసరమైన అన్ని అనుమతులు సింగిల్ విండో విధానంలో ఇస్తామని చెప్పారు. ఎఫ్‌డీసీని పూర్తిగా యాక్టివ్ చేసి సినిమా, నాటక, టీవీ రంగానికి పెద్దపీట వేసేలా కమిటీ వేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సభ్యులంతా సమన్వయంతో పనిచేస్తూ వారి అనుభవంతో అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల న్నారు. సినిమా ఎలా ఉందనే పరిస్థితి నుంచి సినిమాను బతికిం చాలనే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి కార్యాచరణతో చలన చిత్ర పరిశ్రమను అన్ని విధాలా కాపాడుకుం టామన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సినీ పరిశ్రమకు అన్ని విధాలా సహకారం అందించాలని కోరుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే సినీ పరిశ్రమకు కేరాఫ్ అడ్రస్‌గా మారిం దని.. ఏపీలో కూడా తెలుగు సినిమా షూటింగ్‌లు జరిగేలా ప్రోత్స హిస్తామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు.

### చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల శివాజీ మినహా అందరూ హాజరయ్యారు. చైర్మన్‌గా పి.భరత్ భూషణ్, డైరెక్టర్లుగా మెహర్ రమేష్, సుమన్ తల్వార్, చదలవాడ శ్రీనివాసరావు, బుర్రా సాయిమాధవ్, వై.ఝాన్సీ, కూచిభొట్ల సుబ్రహ్మణ్య వివేకానంద (వివేక్ కూచిభొట్ల), వి.సముద్ర, కె.ఉమామహేశ్వరరావు (సీనియర్ జర్నలిస్ట్), మీర్, కందిమళ్ల సాంబశివరావు (చిలకలూరిపేటకు చెందిన రిటైర్డ్ అధ్యాపకులు, రచయిత), ఎస్.వెంకట కృష్ణారెడ్డి, జి.రాజ్ వెంకటేశ్వరయాదవ్, డి.సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేశారు.






# జగన్‌రెడ్డి అండ్ కో వక్రబుద్ధి

- విద్యార్థులకు కిట్లపై అబద్ధాలు
- విద్యాశాఖ ప్రకటనను వక్రీకరించిన సైకోలు
- పూర్తిగా నిలిపివేసిందంటూ దుష్ప్రచారం
- పాఠశాలల ప్రారంభం నాటికి పంపిణీ



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందని, పేద విద్యార్థులకు ఈ ఏడాది యూనిఫాం, షూ, బ్యాగ్‌లు, పాఠ్యపుస్తకా లు ఇవ్వడం లేదని సోషల్ మీడియాలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఇది పూర్తిగా అవాస్తవం. వందశాతం అబద్ధం.

పశ్చి మాసియా యుద్ధ ప్రభావంతో అంతర్జాతీయంగా ముడిసరుకుల ధరల పెరుగుదల, రవాణా అడ్డంకుల వల్ల యూనిఫాం క్లాత్, బ్యాగులు, బూట్ల సరఫరా కేవలం నెలరోజులు ఆలస్యమవుతుం దని విద్యాశాఖ తెలిపింది. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారం భమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ఖచ్చితంగా అందుతాయి.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లో మిగిలిన దుస్తులు, వస్తువులు సాధ్యమైనంత త్వరగా పంపిణీ చేయడానికి తయారీ సంస్థలతో అధికారులు నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. వాస్తవం ఇలా ఉంటే కూటమి ప్రభుత్వంపై విష ప్రచారానికి అలవాటుపడిన జగన్‌రెడ్డి అండ్ కో ప్రభుత్వ విద్యను పేద పిల్లలకు దూరం చేసేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో కిట్లు పంపిణీ కాస్త ఆలస్యం అవుతుందని నిజాయితీగా అధికారులు ప్రకటిస్తే..దానిని వక్రీకరించి అసలు కిట్ల పంపిణీ ఉండదంటూ విషప్రచారం చేయడం జగన్‌రెడ్డి వక్రబుద్ధికి మరో నిదర్శనం.



# ఉండవల్లి కొండల్లో మంటలు

- **ఘటనపై కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం**
- **మంటలను అదుపులోకి తెచ్చినట్టు నివేదిక**
- **స్థానికులు ఆందోళన చెందవద్దన్న అధికారులు**

ఉండవల్లి (చైతన్య రథం): ఉండవల్లి కొండల్లో ఆదివారం సాయంత్రం అగ్గి రాజుకుంది. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్లు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే చర్యలు ప్రారంభించాయి. అగ్గి రాజుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ సాయి కాంత్‌వర్మ, అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో మాట్లాడారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చినట్టు సంబంధిత అధికారులు సీఎంకు నివేదించారు. కాలనీలు, జనవాసాలవైపు మంటలు విస్తరించకుండా అగ్నిమాపక శాఖ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. చర్చి దగ్గర్లోకి మంటలు వచ్చిన వెంటనే ఫైర్ ఇంజన్లతో మంటలను నియంత్రించిన సిబ్బంది.. కొండ దిగువ నివాస ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ప్రమాదం లేదని.. సిబ్బంది అలెర్టుగా ఉన్నారని సీఎం చంద్రబాబుకు గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ వివరించారు. ఉండవల్లి సమీపంలోని కుమ్మరిగుంట చెరువువద్ద రెండు ఫైర్ ఇంజన్లను అధికారులు అందుబాటులో ఉంచారు. ఫైర్‌సేఫ్టీ వాహనాలు చేరుకోగలిగిన ప్రాంతం వరకూ వెళ్లి పైపుల సహాయంతో మంటలు అదుపు చేశారు. ఇళ్లకు సమీపంలో మంటలు లేవని అగ్నిమాపక సిబ్బంది అలెర్టుగా ఉన్నారని అధికారులు తెలిపారు. మంటలు పూర్తిగా ఆరిపోయేవరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ఇతర ప్రాంతాలనుంచి అగ్నిమాపక వాహనాలను తెప్పించాలని సూచించారు. స్థానిక ప్రజలు ఆందోళన చెందకుండా ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సీఎం ఆదేశించారు.



# కూటమి ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

- **అభివృద్ధి..సంక్షేమమే ప్రధాన అజెండా**
- **మంత్రులు వాసంశెట్టి, కందుల దుర్గేష్**
- **కుడా చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరు**

కాకినాడ(చైతన్యరథం): కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా) చైర్మన్‌గా తలాటం సత్య ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన చైర్మన్ తలాటం సత్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, నగర ఎమ్మెల్యే వనమా డి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు తదితర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన



హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తూ గౌరవప్రదమైన స్థానాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని తెలిపారు. కూడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తలాటం సత్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో కూడా పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తూ, వైసిపి హయాంలో రాష్ట్రంలోని పలు విభాగాలు నిర్వీర్యం అయ్యాయని, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తిన్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అన్నివర్గాల ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తోం దన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం నాయకులు తలాటం సత్యను అభినందించి విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అధ్యంతం ఉత్సాహభరిత వాతా వరణంలో సాగింది.

# టీడీపీతోనే జెన్ జీ భవిత!

నేను జెన్‌జీకి చెందిన ఒక సాధారణ యువకుడిని. సోషల్ మీడియా, ఏఐ, స్టార్టప్‌లు, గ్లోబల్ అవకాశాల మధ్య పెరిగిన తరం మాది. మేము కేవలం రాజకీ య నినాదాలు నమ్మే తరం కాదు. ఎవరు ఏమి చేశారు? ఎవరి వల్ల భవిష్యత్తు ఉంటుంది? ఎవరి విజన్ మన జీవితాన్ని మార్చగలదు? అనే విషయాలు చూసే తరం. అందుకే నేను నమ్మేది ఒక్కటే.. ఈ ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ఇవ్వగల రాజకీయ ఆలోచన ఉంటే అది తెలుగుదేశం పార్టీది. ఆ ఆలోచనలకు పునాది వేసింది చంద్రబాబు నాయుడు. ఆ విజన్‌ను జెన్‌జీ భాషలో ముందుకు తీసుకెళుతున్న నాయకుడు నారా లోకేష్.

**మాకు కావాల్సింది ఫ్యూచర్..ఫేక్ ఎమోషన్స్ కాదు**

ఈరోజు యువతకు ఉద్యోగాలు కావాలి. స్కిల్ కావాలి. టెక్నాలజీ కావాలి. ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు కావాలి. కానీ కొంతమంది రాజకీయాలు ఇంకా కులం, ద్వేషం, అరాచకం, ఫేక్ ప్రచారం దగ్గరే ఆగిపోయాయి. మా తరం అలాంటివి ఎక్కువకాలం నమ్మదు. ఎందుకంటే మేము గూగుల్ చేస్తాం. ఫ్యాక్ట్ చెక్ చేస్తాం. కంపేర్ చేస్తాం. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన నాయకుడు ఎవరు? ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకొచ్చిన నాయకుడు ఎవరు? యువత కోసం స్కిల్ యూనివర్సిటీలు, స్టార్టప్ పాలసీలు, డిజిటల్ విజన్ గురించి ముందే ఆలోచించిన నాయకుడు ఎవరు? అంటే సమాధానం చంద్రబాబు నాయుడే.

**జెన్‌జీకి లోకేష్ ఎందుకు కనెక్ట్ అవుతున్నారు?**

నారా లోకేష్ గారిలో నేను చూసేది కేవలం ఒక రాజకీయ నాయకుడిని కాదు. నూతన ఆలోచనలతో ముందుకు వెళ్లే ఒక మోడ్రన్ లీడర్‌ను. ఆయన మాట్లాడేది యువత భాషలో ఉంటుంది. ఏఐ గురించి మాట్లాడతారు. స్టార్టప్‌ల గురించి మాట్లాడతారు. స్కిల్



డెవలప్‌మెంట్ గురించి మాట్లాడతారు. జాబ్ క్రియేషన్ గురించి మాట్లాడతారు. ఈరోజు ప్రపంచం మారుతోంది. డిగ్రీ ఉంటే సరిపోదు. స్కిల్ ఉండాలి. అందుకే లోకేష్ గారు విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగడం, టెక్నాలజీ వినియోగం పెరగడం, విద్యార్థుల్లో నమ్మకం పెరగడం చూస్తుంటే మార్పు కనిపిస్తోంది.

**మాకు కావాల్సింది అవకాశాలు**

జెన్ జీకి రాజకీయాల్లో గొడవలు కాదు... గ్రోత్ కావాలి. మాకు పెట్టుబడులు వస్తే ఉద్యోగాలు వస్తాయని తెలుసు. ఇండస్ట్రీలు వస్తే కుటుంబాలు బాగు పడతాయని తెలుసు. ఈరోజు ఏపీకి కంపెనీలు రావడం వెనుక ఒక నమ్మకం ఉంది. ఆ నమ్మకం చంద్రబాబు గారి అడ్మినిస్ట్రేషన్. ఆ నమ్మకాన్ని యువతలోకి తీసుకెళ్తున్నది లోకేష్ నాయకత్వం. ఒకప్పుడు హైదరాబాద్ గురించి మాట్లాడే వాళ్లు. ఇప్పుడు అమరావతి గురించి, విశాఖ గురించి, రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ గురించి మాట్లాడుతున్నారు. ఇది యాదృచ్ఛికం కాదు. ఇది విజన్.

**సోషల్ మీడియాలో నిజం కోసం పోరాడాల్సిన సమయం**

ఈరోజు సోషల్ మీడియా చాలా శక్తివంతమైన ఆయుధం. దాన్ని కొందరు ఫేక్ ప్రచారం కోసం వాడు తున్నారు. కానీ మేము నిజం కోసం వాడాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే యువత బాధ్యత తీసుకోవాలి. నిజాలను చెప్పాలి. ఫ్యాక్ట్స్‌తో మాట్లాడాలి. ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. టీడీపీ అంటే కేవలం ఒక పార్టీ కాదు. అది అభివృద్ధి మీద నమ్మకం. టెక్నాలజీ మీద నమ్మకం. యువత మీద నమ్మకం.

**జెన్‌జీ టీడీపీతో ఎందుకు నడుస్తుందంటే?**

మాకు భవిష్యత్తు కావాలి. మాకు ఉద్యోగాలు కావాలి. మాకు ప్రపంచ స్థాయి అవకాశాలు కావాలి. మాకు స్కిల్ కావాలి. మాకు అభివృద్ధి కావాలి. ఇవన్నీ ఆలోచించే రాజకీయ ఆలోచన టీడీపీ దగ్గర ఉంది. ఆ విజన్‌ను ముందు కు తీసుకెళ్తున్న నాయకత్వం లోకేష్ దగ్గర ఉంది. అందుకే నేను గర్వంగా చెబుతున్నా..జెన్ జీ చూస్తోంది. జెన్ జీ ఆలోచిస్తోంది. జెన్ జీ నిర్ణయం తీసు కుంటోంది. మరి ఆ నిర్ణయం...అభివృద్ధి వైపు....భవిష్యత్తు వైపు...టీడీపీ వైపు..

*- శశికుమార్, జెన్‌జీ*




# రైతాంగానికి అండగా కూటమి

- వ్యవసాయంనుంచి ఆక్వా వరకు ప్రతిరంగంపై ప్రత్యేక దృష్టి
- ఎండలు, మార్కెట్ సంక్షోభాలపై హై అలర్ట్
- ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారంపై మంత్రి ఫోకస్
- ప్రకృతి సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధం
- రైతులకు సాంకేతిక సహాయం, సబ్సిడీలు, మార్కెట్ మద్దతు
- రైతు ప్రయోజనాల పరిరక్షణలో రాజీ లేదంటున్న ప్రభుత్వం
- వైసీపీ అసత్య ప్రచారాలపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫైర్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో రైతులు, పౌల్ట్రీ, ఉద్యాన, ఆక్వా రంగాలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై కూటమి ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా పనిచేస్తోందని, రైతాంగ ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, అనుబంధ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. యూరియా లభ్యత నుంచి మొక్కజొన్న ధరలు, రొయ్యల మార్కెట్ పరిస్థితులు, కొబ్బరి రైతుల సమస్యలు, అనంతపురం నీటి ఎద్దడి వరకు ప్రతి అంశంపై వ్యవసాయ, అనుబంధ శాఖల డైరెక్టర్లతో మంత్రి జూమ్ సమావేశం నిర్వహించి ప్రతి అంశంపై లోతైన చర్చ జరిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రాజీ పడదు. ప్రజా సమస్యలను పరిష్కరించడం మా లక్ష్యం. కానీ వైసీపీ నాయకులు మాత్రం సమస్యల పరిష్కారంపై కాకుండా రాజకీయ లాభాల కోసం అబద్ధాల ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలను బాగా అర్థం చేసుకుంటున్నారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేకుండా సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని



అధికారులు వివరించారు. అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా మార్కెట్ పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోంది. మధ్యవర్తుల దోపిడీని అరికట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం కారణంగా వచ్చిన తాత్కాలిక పరిస్థితులను అధిగమించేందుకు మత్స్యశాఖ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సమావేశంలో చర్చించారు. కొబ్బరి రైతులకు మద్దతుగా మార్కెటింగ్ అవకాశాలు పెంచడం, సహాయక చర్యలు చేపట్టడంపై ఉద్యానవన శాఖకు మంత్రి దిశానిర్దేశం చేశారు. నీటి ఎద్దడిపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, సాగు, తాగునీటి అవసరాల కోసం ప్రత్యామ్నాయ చర్యలు అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అసాధారణ ఎండలు, వాతావరణ మార్పులు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు వంటి సవాళ్ల మధ్య కూడా రైతులు, పౌల్ట్రీ, ఆక్వా, ఉద్యాన రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతోందని తెలిపారు. రాష్ట్రంలో 45 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్న భీకర ఉష్ణోగ్రతల కారణంగా పౌల్ట్రీ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, గత నాలుగు రోజులుగా నమోదైన వడగాల్పుల ప్రభావంతో రాష్ట్రంలోని సుమారు 5.5 కోట్ల కమర్షియల్ లేయర్ కోళ్లలో 2.5 శాతం నుంచి 3.5 శాతం వరకు మరణాలు సంభవించినట్లు ప్రాథమిక అంచనా అని వెల్లడించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఒక్కో కోడికి రూ. 100 చొప్పున గరిష్టంగా 100 కోళ్ల వరకు, ఒక్క లబ్దిదారునికి గరిష్టంగా రూ. 10,000 వరకు పరిహారం అందించవచ్చని పేర్కొన్నారు. అయితే నష్టం అంచనా రూ. 10,000 కంటే అధికంగా ఉన్న సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక సహాయం అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

గత ప్రభుత్వంలో 2020-21 ఖరీఫ్‌లో 1,98,092 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ. 95.62 కోట్ల నష్టం, అదే ఏడాది రబీలో 2,98,391 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ. 91.50 కోట్ల నష్టం, 2021-22 రబీలో 2,762 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ. 0.19 కోట్ల నష్టం, 2022-23 రబీలో 71,064 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ. 2.44 కోట్ల నష్టం సంభవించినప్పటికీ ప్రస్తుతం రైతులకు నష్టం లేకుండా సమర్థవంతమైన విధానంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. రైతులను కాపాడేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా 2.04 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను ఎంఎస్‌పి వద్ద కొనుగోలు చేయాలని నిర్ణయించి, ప్రైజ్ స్టెబిలైజేషన్ ఫండ్ (పీఎస్ఎఫ్) నుంచి రూ. 630 కోట్ల అడ్వాన్స్ మంజూరు చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు.

అనంతపురం జిల్లాలో గార్లదిన్నె, సింగనమల, బుక్కరాయసముద్రం, కంబదూరు, సెట్టూరు, ఆత్మకూరు, యాడికి మండలాల్లోని సుమారు 37 వేల హెక్టార్ల బత్తాయి, నిమ్మ విస్తీర్ణంలో దాదాపు 2,260 హెక్టార్లు నీటి ఎద్దడికి గురైనట్లు వివరించారు. రెండు నెలల క్రితమే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేషన్ పథకానికి హెక్టారుకు రూ. 40 వేల వ్యయంపై రూ. 22 వేల రాయితీ, డబుల్ లేటరల్ డ్రిప్ వ్యవస్థకు హెక్టారుకు రూ. 41,850 వరకు సబ్సిడీ, 20x20x3 మీటర్ల రైతు నీటి కుంటలకు రూ. 90 వేల రాయితీతో పాటు ఫెన్సింగ్‌కు అదనంగా రూ. 15 వేల సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. వీడ్ మ్యాట్ వినియోగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సుమారు 1.10 లక్షల ఎకరాల్లో సాగవుతున్న కొబ్బరి పంటలో గత ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు నమోదైన భారీ వర్షాలు, అధిక తేమ, తగినంత సూర్యరశ్మి లేకపోవడం వల్ల పువ్వులు, పిందెలు రాలిపోవడంతో దిగుబడులు తగ్గాయని తెలిపారు. సాధారణంగా ఎకరాకు 1,000 నుంచి 1,200 కాయలు దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో 600 నుంచి 800 కాయలకే పరిమితమైందన్నారు. అయితే ఇది పూర్తిగా తాత్కాలిక పరిస్థితి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం కొత్త కొబ్బరి కురిడి వెయ్యింటికి రూ. 15,000, పాత కాయ గండేరా రూ. 30,000, గుటుగుటు రూ. 25,000, కొత్తకాయ గండేరా రూ. 28,000, కొత్తకాయ గుటుగుటు రూ. 24,000, పాత ముక్కుడు కాయ రూ. 15,000-16,000, కొత్త సచ్చి కాయ రూ. 15,000-16,000 మధ్య ధర పలుకుతోందని, కొబ్బరి నూనె 15 కిలోల టిన్ రూ. 5,000, కిలో ధర సుమారు రూ. 350గా ఉందని తెలిపారు. జ్యేష్ఠ మాసం ముగిసిన వెంటనే ఉత్తరాది రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు.

మరోవైపు రొయ్యల రైతులకు ఎస్ఈఏఐ ఏపీ రీజియన్ పూర్తి భరోసా ఇచ్చిందని, అంతర్జాతీయంగా ఈక్వడార్ తదితర దేశాల్లో ధరలు తగ్గినా, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ధరల పతనం ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రైతుల ప్రయోజనాల కోసం 100 కౌంట్ రొయ్యలకు కిలోకు రూ. 230, 40 కౌంట్‌కు రూ. 330, 30 కౌంట్‌కు రూ. 430 ధరలను ఈ నెలాఖరు వరకు కొనసాగిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. చిన్న సైజు రొయ్యలను తొందరపడి హార్వెస్ట్ చేయవద్దని, ప్రకటించిన ధరల కంటే తక్కువకు అమ్మవద్దని రైతులకు సూచించారు. గత వారం ఆక్వా ఫీడ్ రేట్లు పెరుగుతున్నాయనే రైతుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సెక్రటేరియట్‌లో ఆక్వా అడ్వైజరీ కమిటీతో అత్యవసర సమావేశం నిర్వహించిందని మంత్రి తెలిపారు. ఆ సమావేశంలో ఫీడ్ ధరల పెరుగుదలను తాత్కాలికంగా నిలిపివేసి, పూర్తి విచారణ అనంతరం ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసినట్లు చెప్పారు. రైతులు ఆందోళన చెందకుండా జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు, నిసోడ్ అధికారులు సమన్వయంతో సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని, రైతు ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ, పౌల్ట్రీ, ఉద్యాన, ఆక్వా రంగాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ జూమ్ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, వ్యవసాయ, మత్స్య, ఉద్యానవన, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖల డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం

- బీసీలను వ్యాపారవేత్తలను చేయాలన్నదే సీఎం లక్ష్యం
- ఆదరణ 3.0లో యాదవులకు ప్రాధాన్యం
- టీడీపీకి యాదవులు మూల స్తంభాలు
- పసుపు జెండా గెలుపులో ఆ సామాజిక వర్గానిదే కీలక పాత్ర
- వైసీపీ అడ్డుకున్నా యాదవులకు స్థలమిచ్చా...
- యాదవ కల్యాణ మండపం ప్రారంభోత్సవంలో మంత్రులు సవిత, కొలుసు, ఎంపీ పార్థసారథి
- కల్యాణ మండపం నిర్మాణానికి సొంత నిధులు అందించిన మంత్రి సవిత

గోరంట్ల / శ్రీసత్యసాయి (చైతన్య రథం): యాదవులు టీడీపీకి మూల స్తంభాలని, ఆ సామాజిక వర్గానికి చెందిన ఎందరో ఉద్దండ నేతలు పసుపు జెండా ఎగురవేయడంలో కీలక పాత్ర పోషించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత కొనియాడారు. యాదవుల ఆర్థిక వృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో యాదవులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామ సమీపంలో 50 సెంట్ల స్థలంలో యాదవ కల్యాణ మండపం నిర్మాణానికి ఆదివారం జరిగిన భూమి పూజలో రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు.



ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బీసీల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీని అన్న ఎన్టీఆర్ స్థాపించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్నింటా బీసీలకు అగ్రతాంబూలం వేస్తున్నారన్నారు. బీసీల్లో కీలక సామాజిక వర్గమైన యాదవులు టీడీపీకి ఆది నుంచి మూల స్తంభాలుగా నిలిచారన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, బీద రవిచంద్ర యాదవ్ వంటి ఎందరో నేతలు పసుపు జెండా గెలుపులో కీలక పాత్ర పోషించారన్నారు. అన్ని రకాల పదవుల కేటాయింపుల్లోనూ యాదవ సామాజిక వర్గానికి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. యాదవుల ఆర్థిక వృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో యాదవులకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. బీసీలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు అవకాశమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

### వైసీపీ అడ్డుకున్నా యాదవులకు స్థలమిచ్చా...

గోరంట్ల మండలంలో యాదవుల కల్యాణ మండపం నిర్మాణానికి వైసీపీ నాయకులు అడ్డుకోడానికి కుట్ర పన్నారని మంత్రి సవిత మండిపడ్డారు. వారెన్ని ఆటంకాలు సృష్టించినా యాదవ కల్యాణ మండపం నిర్మాణానికి కేటాయించామన్నారు. శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి యాదవులు ముందుకొస్తే, సీజీఎఫ్ నిధులు మంజూరుకు కృషి చేస్తానని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఇదే ప్రాంతంలో ఇప్పటికే వడ్డెరలకు, కాపులకు, ఉప్పర సంఘాలకు స్థలమిచ్చామన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో బీసీలకు సెంటు స్థలం కూడా కేటాయించలేదని మంత్రి సవిత మండిపడ్డారు.

### రూ. 5 లక్షల సొంత నిధులు అందజేత

యాదవుల కల్యాణ మండపం నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ. కోటి కేటాయించిన ఎంపీ బీకే పార్థసారథికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. గోరంట్లలో ఏర్పాటవుతున్న పలు కుల సంఘాల భవనాలకు తన తండ్రి పేరున విరాళాలు అందజేశానని గుర్తు చేశారు. యాదవ కల్యాణ మండపం నిర్మాణానికి తన తండ్రి ఎస్. రామచంద్రారెడ్డి పేరున రూ. 5,00,116లు సొంత నిధులు ఇవ్వనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి యాదవ్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, కార్మిక కార్పొరేషన్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, సీపీఐ నాయకులు వేమయ్య యాదవ్, పలువురు డైరెక్టర్లు, యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

## సోషల్ మీడియా ట్రెండ్‌లో

# యువత గుండె చప్పుడు వినాలి

- విమర్శలను వినడమే పరిపక్వ నాయకత్వ లక్షణం
- యువత ఆందోళనలను రాజకీయ అస్త్రంగా వాడుకోవద్దు
- ఉద్యోగ కల్పన, పెట్టుబడుల ఆకర్షణే ఎన్డీఏ ప్రభుత్వాల మూల లక్ష్యం
- అసమ్మతిని దేశద్రోహంగా ముద్రవేయడం సరికాదు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి, మే 23: సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన "కాక్రోచ్ జనతా పార్టీ" ట్రెండ్‌ను కేవలం రాజకీయ వ్యక్తీకరణగా కొట్టిపారేయడం సరికాదని, దాన్ని దేశ యువతలో మండిపడుతున్న ఆందోళనలు, నిరాశల ప్రతిబింబంగా కూడా అర్థం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శుక్రవారం స్పష్టం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు యువత ఆకాంక్షలకు, అభద్రతా భావాలకు సున్నితంగా స్పందించే బాధ్యత కలిగి ఉంటాయన్నారు. ముఖ్యంగా ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షలు, ఆర్థిక ఒత్తిళ్లు, వృత్తి భవిష్యత్తుపై అనిశ్చితి బాగా పెరిగిన ఈ తరుణంలో ఇది మరింత కీలకమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువత సంక్షేమం, ఉద్యోగ కల్పన, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధిని ఎల్లప్పుడూ అగ్రప్రాధాన్యంగా పరిగణిస్తున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన, డిజిటల్ ఇండియా, స్టార్టప్ వ్యవస్థ, తయారీ రంగ విస్తరణ, పారిశ్రామిక అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణపై నిర్మాణాత్మక, దూరదృష్టితో కూడిన విధానాలను అనుసరిస్తున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో ఇటువంటి భావోద్వేగ చర్చలు తలెత్తడం విధాన నిర్ణేతలు స్వయంపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని కూడా చాటుతోందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. యువత ఆందోళనలను నిజాయితీగా పరిష్కరించేందుకు ప్రభుత్వాలు అవసరమైన చోట విధానాలను సవరించుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. "పాలన లక్ష్యం ఏమిటంటే యువత నిరాశకు గురికాకుండా, వారి ఆకాంక్షలు వాస్తవ అవకాశాలుగా మారడాన్ని చూసేలా చేయడం" అని పల్లా వ్యాఖ్యానించారు.

### జాతీయ భద్రతపై అప్రమత్తత అవసరం

సోషల్ మీడియా వేదికలు నియంత్రణరహితంగా మారుతున్న తీరును ప్రస్తావించిన పల్లా శ్రీనివాసరావు, దేశ సరిహద్దులకు ఆవల ఉన్న శత్రు శక్తుల ప్రభావ చర్యలు, జోక్యం చేసుకునే ప్రయత్నాల సాధ్యతను పూర్తిగా తోసిపుచ్చలేమని హెచ్చరించారు. అవసరమైనచోట సంబంధిత సంస్థలు ఆ కోణాలను సమగ్రంగా దర్యాప్తు చేయాలన్నారు. అదే సమయంలో ప్రతి విమర్శను, అసమ్మతి వ్యక్తీకరణను దేశ వ్యతిరేకంగా ముద్ర వేయడం కూడా అంతే అసమంజసమని ఆయన నొక్కిచెప్పారు. నిజమైన ప్రజా భావాలకు, దుర్మార్గమైన జోక్యానికి మధ్య తేడాను గుర్తించే పరిపక్వత ఒక ప్రజాస్వామ్యానికి ఉండాలని అన్నారు.

### యువత అసంతృప్తిని రాజకీయ మూలధనంగా వాడుకోవద్దు

నిరుద్యోగ యువత, విద్యార్థుల నిరాశను కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్న తీరును పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా గర్హించారు. ఉద్యోగాలు, పరీక్షలు, అవకాశాలకు సంబంధించిన సహేతుకమైన సమస్యలను రాజకీయ ప్రచార సాధనాలుగా మార్చడం ప్రజాస్వామ్య చర్చను బలోపేతం చేయడానికి కాదు, బలహీనపరచడానికే దారితీస్తుందని హెచ్చరించారు. యువతరం ఎదుర్కొంటున్న భావోద్వేగ వాస్తవాలను ప్రభుత్వాలు, రాజకీయ నేతలు మరింత తీవ్రంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

"ప్రజాస్వామ్యంలో విమర్శలను వినడం బలహీనత కాదు. అది పరిపక్వమైన నాయకత్వానికి చిహ్నం. భారత యువత దేశానికి వ్యతిరేకంగా పని చేయడం లేదు. వారు అవకాశాలు, పారదర్శకత, స్పందించే పాలన కోసం డిమాండ్ చేస్తున్నారు. యువత ఆకాంక్షలపట్ల సున్నితంగా ముందుకు సాగుతూనే, జాతీయ భద్రతను కాపాడేందుకు ఎన్డీఏ ప్రభుత్వాలు నిబద్ధతతో ఉన్నాయి" అని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

---

# హత్యా రాజకీయాలపైనే వైఎస్ కుటుంబం ఎదిగింది

- ఆనాడు బ్రిటిషర్లకు తొత్తులుగా వ్యవహరించి దేశానికే అన్యాయం చేశారు
- జగన్ ప్రమేయం లేకుండా పరిటాల, వివేకా హత్యలు జరగవు
- చెల్లికి ఆస్తి ఇవ్వని జగన్‌కు వెన్నుపోటు రాజకీయాలపై మాట్లాడే హక్కు లేదు
- మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఘాటు విమర్శలు



మంగళగిరి (చైతన్య రథం): హత్యా రాజకీయాలకు వైఎస్ కుటుంబం కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి విమర్శించారు. నాటి రాజారెడ్డి నుంచి నేటి జగన్మోహన్ రెడ్డి వరకు ఆ కుటుంబం రాజకీయ ఎదుగుదలలో ఎందరో అమాయకులు హత్యలకు గురయ్యారని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబం రాజకీయ కుటుంబం కానే కాదని, బ్రిటిష్ వాళ్లకు తొత్తులుగా మారి ఆ కాలంలోనే భారతీయులకు వ్యతిరేకంగా పని చేసిందని ఆరోపించారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, వైఎస్ కుటుంబంలోని మూడు తరాల హత్యా రాజకీయాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. "వార్డు మెంబర్ స్థానానికి ఓడిపోయిన నీచ చరిత్ర వైఎస్ కుటుంబానిది. 1968 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమ్మగారు వైఎస్ జయమ్మ, గాడిచర్ల కృష్ణమూర్తి అనే వ్యక్తిపై ఓడిపోయారు. 1962లోనే రాజారెడ్డిపై రౌడీషీటర్ కేసు ఉంది. ఆ తర్వాత మంగంపేట బైరటీస్ గనుల్లో బీసీ వర్గానికి చెందిన వెంకట నరసయ్య అనే వ్యక్తి దగ్గర చేరారు. పెట్టుబడి లేకుండా ఆయన తన వ్యాపారంలోకి రాజారెడ్డిని తీసుకున్నారు. అనంతరం కాలంలో ఆయన్ని హత్య చేశారు. ఆ హత్యా రాజకీయ పునాదిపై రాజారెడ్డి ఎదిగారు. ఆ హత్యకు సహకరించిన పొలిరెడ్డి అనే వ్యక్తి అనుమానాస్పద మృతి చెందారు. ఆ తర్వాత త్రివేణి స్టీల్ యజమాని మురళి రెడ్డిని హత్య చేశారు. ఆ హత్య జరిగిన తర్వాతే కొళ్లం గంగిరెడ్డి కుటుంబంతో బంధం ఏర్పడింది. 1989 చిన్నముడియం గ్రామంలో రిగ్గింగ్ చేయడానికి వెళ్లారు. ఆ గ్రామస్థులు రాజారెడ్డిని తీవ్రంగా అడ్డుకున్నారు. ఆ తర్వాత శివారెడ్డి హత్యకు ప్లాన్ చేశారు. శివారెడ్డి మరణం తర్వాతే వైఎస్ కుటుంబం రాష్ట్ర రాజకీయాల్లో ఎదిగారు" అని దుయ్యబట్టారు.

### శాంతి ప్రవచనాలు చెబుతున్న జగన్ రెడ్డి, పేర్ల పార్థసారథి రెడ్డికి సమాధానం చెప్పాలి

"పులివెందులలో అనేక హత్యలతో రాజారెడ్డికి ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధాలు ఉన్నాయి. రాజకీయాల్లో రాజారెడ్డికి వ్యతిరేకంగా పోటీచేసిన పేర్ల పార్థసారథి రెడ్డిపై హత్యాయత్నం చేశారు. కత్తులతో నరికారు, అయినా ఆయన బతికి బట్ట కట్టారు. ఆ తర్వాత పార్థసారథి రెడ్డి వర్గీయులు రాజారెడ్డిని హత్య చేశారు. ఆ తర్వాత వాళ్ల సోదరుడు ఉమా రెడ్డి కూడా హత్యకు గురయ్యారు. ఈ కేసులో వైఎస్ అవినాశ్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి, భారతీ రెడ్డి తండ్రి గంగిరెడ్డి మిగతా కొందరు ముద్దాయిలుగా ఉన్నారు. ఆ తర్వాత అధికారం అడ్డం పెట్టుకొని పేర్ల పార్థసారథి రెడ్డి వర్గీయులను జైల్లో పెట్టి నానా హింసలకు గురి చేశారు. వాళ్లను కోర్టులో పెట్టి కనీసం పెరోల్ రాకుండా చేసి కుటుంబాలకు దూరం చేశారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వాళ్లను ఏం చేయలేదని మాట్లాడడం సిగ్గు చేటు" అని బీటెక్ రవి తీవ్ర విమర్శలు చేశారు.

### కడపలో రిగ్గింగ్ పాల్పడి గెలిచిన నీచ చరిత్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డిది

"ఆ తర్వాత రాజారెడ్డి వారసుడు రాజశేఖర్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలు అన్నీ ఇన్నీ కావు. లింగాల మండలంలో పెద్ద గూడల కృష్ణారెడ్డిని హత్య చేయించారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న ముద్దాయిలను పోలీసు స్టేషన్‌లో ఉంచి, రాజశేఖర్ రెడ్డి అదే సమయంలో హైదరాబాద్‌లో ఓ మిలటరీ అధికారితో గొడవపడ్డారు. ఎవరికి అనుమానం రాకుండా ఈ కేసు నుంచి తప్పించుకున్నారు. రిగ్గింగ్ చేసేందుకు డైనమైట్స్ పెట్టి లింగాల మండలంలో భయాందోళనలు సృష్టించారు. ఆ తర్వాత రఘురామిరెడ్డిని హత్య చేశారు. తెలుగుదేశానికి అనుకూలంగా ఉన్న విలేకరి నారాయణ, నంద్యాపల్లి శివరామిరెడ్డిని హత్య చేశారు. ఈ హత్యలతో పులివెందుల టౌన్ వైఎస్ కుటుంబానికి సరెండర్ అయింది" అంటూ వైఎస్ కుటుంబ చరిత్రను బయటపెట్టారు.

### ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డికి వాళ్ల నాన్న మరణం గుర్తుకు వస్తుంది

"జగన్మోహన్ రెడ్డి మనస్తత్వం చాలా క్రిమినల్ మైండ్‌సెట్. బెంగళూరులోనే ఉండి ఎరుకల మహేష్ అనే వ్యక్తిని దారుణంగా హత్య చేయించారు. తర్వాత మహేష్ కుటుంబానికి చెందిన 19 ఏళ్ల ఉదయ్, 20 ఏళ్ల సాకి రామాంజనేయులను హత్య చేయించారు. పక్కా ప్లాన్ ప్రకారం వాళ్లను మద్యంలో మత్తుమందు కలిపి మరి హత్య చేయించారు. ఆ కేసు తనకు అంటుకుంటుందని జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్లిపోయారు. ఈనాడు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ముద్దాయిగా ఉండి చనిపోయిన కోవిట్ గంగాధర్ రెడ్డి ఈ హత్యలో ప్రధాన పాత్ర వహించారు. తెలుగుదేశం పార్టీని వదిలి రానందుకు పరిటాల రవిని హత్య చేయించారు. జగన్మోహన్ రెడ్డి ప్రమేయం లేకుండా పరిటాల రవి హత్య జరగదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జగన్‌రెడ్డికి వాళ్ల నాన్న మరణం గుర్తుకు వస్తుంది. వైఎస్ మరణంలో రిలయన్స్ వారి పాత్ర ఉందని చెప్పి ఆయన మనుష్యులతో వాళ్ల ఆస్తులపై దాడులు చేశారు. 2020లో అదే రిలయన్స్ కుటుంబానికి చెందిన వ్యక్తికి రాజ్యసభ సీటు ఇచ్చి ఎంపీగా చేశారు.

1996లో ప్రజలే చంద్రబాబు నాయుడిని అఖండ మెజారిటీతో గెలిపించారు. ఆ సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అభ్యర్థి, మరి ఎందుకు ఓడిపోయారు? చంద్రబాబు నాయుడు వెన్నుపోటుదారుడు అయితే ప్రజలు ఎందుకు గెలిపిస్తారు? వివేకానంద రెడ్డి హత్య కేసులో వైఎస్ అవినాశ్ రెడ్డి, వాళ్ల కుటుంబం పాత్ర ఉందనడం వాస్తవం కాదా? వాళ్లను ఏనాడైనా జగన్మోహన్‌రెడ్డి వారించారా?

వైఎస్ విజయమ్మ సమక్షంలో ఆస్తిలో షర్మిలకు 40 శాతం ఇస్తామని చెప్పి, ఆ తర్వాత ఆమెతో పాదయాత్ర చేయించి రాజకీయ లబ్ధి పొందాడు. అనంతరం ఆమెను, తల్లి విజయమ్మను ఇంటినుంచి తరిమేశాడు. ఇది కాదా వెన్నుపోటు రాజకీయం? న్యాయంగా పంచాల్సిన ఆస్తి వాటా పంచకుండా సొంత చెల్లికి వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. వైఎస్సార్ కుటుంబానికి అంత నమ్మకంగా ఉంటున్న సతీష్‌రెడ్డిపై హ్యాండ్ గ్రెనేడ్ వేసి అతని హత్యకు పథకం రచించలేదా అనేది సతీష్ రెడ్డే బహిరంగంగా చెప్పాలి" అని బీటెక్ రవి సవాల్ చేశారు.

# 'లేపాక్షి'కి సాంకేతిక హంగులు

- హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం
- ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ రూపకల్పన
- రాష్ట్రస్థాయి నుంచే లేపాక్షి షోరూమ్‌ల పర్యవేక్షణ
- ఏ రోజుకారోజు స్టాక్, అమ్మకాల వివరాల నమోదు
- స్టాక్ పై ఎప్పటికప్పుడు అలెర్ట్స్
- ఇంటికే హస్త కళారూపాలు అందించేలా వాట్సాప్ లింకు
- 'తరంగా' ఏఐ టూల్‌తో లింక్‌లో హస్త కళల సమాచారం
- వాట్సాప్‌లోనే హస్త కళలకు ఆర్డర్లు... డోర్ డెలివరీ
- హస్త కళాకారులకు గౌరవ ప్రద జీవనమే లక్ష్యం :మంత్రి సవిత




అమరావతి (చైతన్య రథం): హస్త కళారూపాలు కేవలం వస్తువులే కాదు, ఆయా ప్రాంతాల సాంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు. వారసత్వ ప్రదాతలు హస్త కళాకారులు. చరిత్రకు ఆనవాలుగా నిలిచే హస్త కళలకు, హస్త కళాకారులకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. హస్త కళాకారులకు గౌరవప్రదమైన జీవనం అందిస్తూనే, హస్త కళారూపాలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. ఇందుకు సాంకేతికతను సాధనంగా వినియోగిస్తోంది. లేపాక్షి షోరూమ్‌ల నిర్వహణతో పాటు కళాకారుల గుర్తింపు, సృజనాత్మకతతో వారు రూపొందించే కళారూపాలను సామాన్య ప్రజలకు సైతం సకాలంలో అందించేలా ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించింది. ఆయా కళారూపాల విశిష్టత, సాంస్కృతి సంప్రదాయాలను తెలిపేలా ఏఐ టూల్‌ను వినియోగిస్తూ మరో ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో హస్త కళలకు ప్రాచుర్యం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాచీన భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలను హస్త కళారూపాల్లో ప్రస్తుత తరానికి హస్త కళాకారులు అందిస్తూ వస్తున్నారు. సరైన ప్రాచుర్యం, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో హస్త కళాకారుల జీవనం భారంగా గడుస్తోంది. లేపాక్షి షోరూమ్‌ల నిర్వహణతో ప్రభుత్వాలు హస్త కళలకు ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. అవి పూర్తి స్థాయిలో హస్త కళాకారులకు భరోసా కల్పించలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అటు కళలను ప్రోత్సహిస్తూనే, ఇటు హస్త కళాకారులకు మెరుగైన జీవనం అందించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీహెచ్‌డీసీ) ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఒకవైపు నేటి తరం అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తూ, లేపాక్షి షోరూమ్‌లకు నూతన హంగులు కల్పిస్తోంది. మరోవైపు హస్త కళాకారులకు నూతన ఆవిష్కరణలు చేసేలా శిక్షణ అందజేస్తోంది. అదే సమయంలో హస్త కళాకారులు రూపొందించిన కళారూపాలను వినియోగదారుల చెంతకు చేర్చేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందుకు తరంగా అనే రియల్ టైమ్ వ్యవస్థను, ఏఐ టూల్‌తో కళాక్షి అనే యాప్‌ను రూపొందించింది. ఈ రెండింటినీ త్వరలోనే ప్రారంభించి, హస్త కళల అమ్మకాలు పెంచేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది.

**'తరంగా'తో లేపాక్షి నిర్వహణ**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీహెచ్‌డీసీ) ఆధ్వర్యంలో 19 లేపాక్షి షోరూమ్‌లున్నాయి. వాటిలో ఢిల్లీ, కోల్‌కత్తా, హైదరాబాద్ మినహా మిగిలిన 16 షోరూమ్‌లూ ఏపీలోనే ఉన్నాయి. ప్రస్తుతం ఆయా షోరూమ్‌ల నిర్వహణ జిల్లా స్థాయి అధికారుల నేతృత్వంలో సాగుతోంది. ఇకపై అన్ని షోరూమ్‌ల నిర్వహణకు రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరిగేలా తరంగా పేరుతో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించారు. రియల్ టైమ్‌లో షోరూమ్‌ల నిర్వహణ, స్టాక్ వివరాలు, సిబ్బంది పనితీరు, రోజువారీ అమ్మకాలు వంటి అంశాలను నేరుగా కమాండ్ కంట్రోల్ ద్వారా ఇకపై పర్యవేక్షించనున్నారు. ఏపీహెచ్‌డీసీ పరిధిలో అన్ని షోరూమ్‌ల్లో హస్త కళారూపాల స్టాక్‌తో పాటు వాటి అమ్మకాల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుంటారు. ఏయే ప్రాంతాల్లో ఏయే కళారూపాలకు డిమాండ్ ఉందో గుర్తించి, అందుకు అనుగుణంగా సప్లయ్ చేస్తుంటారు. ఏ షోరూమ్‌ల్లో అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి, ఎక్కడ తక్కువగా ఉన్నాయో గుర్తించి అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోడానికి తరంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఉపయోగపడనుంది. ముఖ్యంగా సిబ్బంది పనితీరును ఏ రోజుకారోజు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

**అలెర్ట్స్‌తో సప్లయ్...**

తరంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థలో మరో ముఖ్య అంశం అలెర్ట్స్. ఒక షోరూమ్‌లో స్టాక్ తక్కువగా ఉన్నప్పుడు కమాండ్ కంట్రోల్ ద్వారా ఎరుపు రంగులో అలెర్ట్స్ చూపుతుంది. నిల్వలు తక్కువగా ఉన్నప్పుడు ఆరెంజ్ రంగులో అలెర్ట్స్ చూపుతుంది. ఈ అలెర్ట్స్‌తో స్టాక్‌పై స్థానికంగా ఉండే షోరూమ్ నిర్వాహకులతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉండే అధికారులకు కూడా సమాచారం ఎప్పటికప్పుడు అందుతుంది. దీనివల్ల వినియోగదారులకు కళారూపాలను అందివ్వగలుగుతారు. అదే సమయంలో హస్త కళాకారులకు ఆయా కళారూపాల తయారీకి ఆర్డర్లు అందించే అవకాశం కలుగుతుంది. కమాండ్ కంట్రోల్ ద్వారా ఏయే షోరూమ్‌ల్లో స్టాక్ ఎక్కువగా ఉందో గుర్తించి, వాటిని తక్కువ స్టాక్ ఉన్న షోరూమ్‌లకు అందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల హస్త కళారూపాల అమ్మకాలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.

**వాట్సాప్‌లో ఏఐ టూల్ 'కళాక్షి' లింక్**

ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల డోర్ డెలివరీ మాదిరిగా వినియోగదారుల చెంతకే హస్త కళారూపాలు అందజేయాలన్న సదుద్దేశంతో వాట్సాప్ ద్వారా కళాక్షి పేరుతో సమాచారమందించనున్నారు. ఏఐ టూల్‌తో రూపొందించిన ఈ కళాక్షి లింక్‌లో హస్త కళారూపాలు, వాటి తయారీ విధానం, సాంస్కృతి సంప్రదాయ నేపథ్యం వివరించారు. వాటితో పాటు ఆయా కళారూపాలు తయారు చేసే హస్త కళాకారుల గురించి సమాచారం అందిస్తారు. వినియోగదారుడికి కావాల్సిన కళారూపం, వాటి వివరాలను తెలపాలని కోరుతూ సెల్ ఫోన్‌లో కళాక్షి వాట్సాప్ లింక్‌లో తెలుగులో గాని, ఇంగ్లీష్ గాని టైప్ చేయగానే రెండు మూడు సెకన్ల వ్యవధిలో మొత్తం సమాచారం అందుతుంది. దీనివల్ల హస్త కళారూపాల ప్రాముఖ్యతతో పాటు హస్త కళాకారుల నేపథ్యం కూడా వినియోగదారులకు తెలుసుకునే సౌలభ్యం కలుగుతుంది. అదే సమయంలో వినియోగదారులకు తమకు కావాల్సిన కళారూపాలను ఇంటి వద్దే ఉండి ఎంచుకునే సదుపాయం కలుగుతుంది. తద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే హస్త కళారూపాలను డోర్ డెలివరీ చేసే అవకాశం కలుగుతుంది.

**హస్త కళాకారులకు గౌరవప్రద జీవనమే లక్ష్యం: మంత్రి సవిత**

ఏపీలో ఆయా ప్రాంతాల సాంస్కృతి సంప్రదాయాలను తెలిపే హస్త కళలకు విస్తృత ప్రాచుర్యం కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. తద్వారా హస్త కళాకారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ఇందుకోసం తరంగా రియల్ టైమ్ వ్యవస్థతో పాటు కళాక్షి అనే వాట్సాప్ లింక్‌ను కూడా లేపాక్షి ఎండీ విశ్వ, ఆయన బృందం రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీహెచ్‌డీసీ) పేరు మీద వెబ్‌సైట్ ఉందన్నారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకే వారు కోరిన కళారూపాలను అందించాలన్న ఉద్దేశంతో ఏఐ టూల్ కళాక్షి వాట్సాప్ లింక్‌ను రూపొందించారన్నారు. మొత్తం అన్ని లేపాక్షి షోరూమ్‌లను రాష్ట్ర స్థాయి నుంచే పర్యవేక్షించడానికి తరంగా ఏఐ ఆధారిత రియల్ టైమ్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హస్త కళలకు ప్రాచుర్యం కల్పిస్తూ, హస్త కళాకారులకు గౌరవప్రద జీవనం అందించాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. సీఎం చంద్రబాబు ఆశయాన్ని తరంగా రియల్ టైమ్ వ్యవస్థతో పాటు కళాక్షి వాట్సాప్ లింక్ ద్వారా నెరవేర్చే అవకాశం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు.

# పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ మహానాడు

## *అంగరంగ వైభవంగా క్లస్టర్లలో మహానాడు నిర్వహిస్తాం : మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి*



ప్రకాశం /ఒంగోలు (చైతన్య రథం): పశ్చిమ ఆసియా దేశాల యుద్ధ ప్రభావంతో పొదుపు చర్యల్లో భాగంగా డిజిటల్ మహానాడుకు టీడీపీ శ్రీకారం చుట్టిందని దీన్ని విజయవంతం చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలులో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి డా. స్వామి మాట్లాడుతూ.. పశ్చిమ ఆసియా దేశాల్లో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో పొదుపు చర్యల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ డిజిటల్ మహానాడుకు శ్రీకారం చుట్టిందన్నారు. నెల్లూరులో నిర్వహించాల్సిన మహానాడును రద్దు చేసి, రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ స్థాయిలో డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో అంగరంగ వైభవంగా మహానాడు కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ప్రతి క్లస్టర్‌లో ఎల్‌ఈడీ స్క్రీన్ల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు. మహానాడుకు హాజరయ్యే పార్టీ కార్యకర్తలకు ఆహారం, త్రాగునీటి వసతులు కల్పిస్తామని తెలిపారు. మండల, నియోజకవర్గ స్థాయిలో రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సారథ్యంలో నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజు ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించడం, పార్టీ జెండా ఆవిష్కరణ, సీనియర్ నాయకులకు సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే మండల, నియోజకవర్గ స్థాయిలో ఆమోదించిన తీర్మానాలను జాతీయ పార్టీ కార్యాలయానికి పంపించాలని మంత్రి సూచించారు. డిజిటల్ మహానాడును టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.

చైతన్యరథం



# శ్రమకు గుర్తింపు... శ్రామికులకు గౌరవం

- లేబర్ అడ్డాలతో నూతన అధ్యాయం
- కార్మికుల నైపుణ్యాలకు పదును పెట్టేలా స్కిల్ ట్రైనింగ్
- వివాహం నుంచి ప్రసూతి వరకు... కార్మిక కుటుంబాలకు ఆర్థిక రక్ష
- సేఫ్టీ ఫస్ట్ నినాదంతో పారిశ్రామిక భద్రతలో నూతన ప్రమాణాలు
- భవన నిర్మాణ కార్మికులకు కూటమి భరోసా
- ఈఎస్ఐ ఆస్పత్రులలో సరికొత్త డిజిటల్ విప్లవం
- రెక్కల కష్టానికి రక్షణగా నిలిచిన ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలన

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర నిర్మాణంలో అహర్నిశలు శ్రమిస్తూ, సమాజానికి వెన్నెముకలా నిలిచే సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విప్లవాత్మక అడుగులు వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక విధాన లోపాలు, నిధుల దారి మళ్లింపుతో కుదేలైన నిర్మాణ రంగాన్ని, కార్మిక వ్యవస్థలను పునరుద్ధరిస్తూ కొత్త ఆశలు చిగురింపజేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో, అటు పారిశ్రామిక అభివృద్ధిని, ఇటు కార్మికుల ప్రాణ భద్రతను సమానంగా ముందుకు తీసుకెళ్తూ కార్మిక శాఖలో సరికొత్త ప్రగతి ఆవిష్కృతమైంది. కార్మికుని సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం, రక్షణే ధ్యేయంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. వివిధ రంగాల్లోని కార్మికులకు స్కిల్ అప్‌గ్రేడ్ అయ్యేలా వారికి ట్రైనింగ్ ఇప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇప్పించడంపై ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. ఇదే సమయంలో వారి గౌరవాన్ని మరింత పెంచేలా లేబర్ అడ్డాలను నిర్మించడం, వారి సంక్షేమం కోసం నిధులు కేటాయించడం, అలాగే వారి ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆస్పత్రుల నిర్మాణం వంటివి చేపట్టడం వంటి చర్యలు తీసుకుని కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఈ రెండేళ్ల పాలనలో జరిగిన పరిణామాల బట్టి కచ్చితంగా చెప్పొచ్చు.

### లేబర్ అడ్డాలతో కార్మికులకు సరికొత్త వైభవం

రోజువారీ ఉపాధి కోసం ఉదయాన్నే రోడ్ల పక్కన, కూడళ్లలో ఎండనక, వాననక నిలబడి ఎదురుచూసే దినసరి కూలీల కష్టాలకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు వంటి ప్రాంతాలతో పాటు, ఉమ్మడి జిల్లాల కేంద్రంగా లేబర్ అడ్డాల నిర్మాణాలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆధునిక ఇంటిగ్రేటెడ్ లేబర్ అమెనిటీస్ సెంటర్స్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ లేబర్ అడ్డాల ద్వారా కార్మికులకు ఒకే చోట స్వచ్ఛమైన తాగునీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులతో పాటు ఉద్యోగ సమాచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను అందిస్తున్నారు. పని ఉన్నప్పుడు అక్కడి నుంచి పనులకు వెళ్తారు, పనులు లేనప్పుడు ఆ సమయాన్ని స్కిల్ అప్‌గ్రేడ్ చేసుకునేలా కార్యాచరణను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లోని కార్మికులకు ఉన్న అనుభవానికి టెక్నాలజీని జోడిస్తే, వారికి మరింత మెరుగైన ఉపాధి కల్పించే ఉద్దేశంతో నైపుణ్యాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కార్మికులను కేవలం ఓటర్లుగా కాకుండా రాష్ట్ర నిర్మాణంలో వారిని కీలక భాగస్వాములను చేసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది.

### నిలిచిన పథకాలకు జీవం పోస్తూ... శ్రామిక లోకానికి అండ నిలుస్తూ...

రాష్ట్రంలో దాదాపు 88 లక్షల మందికి పైగా నమోదైన అసంఘటిత కార్మికులు ఉండగా, అందులో 18 లక్షలకు పైగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. గత ఐదేళ్ల కాలంలో డూప్లికేషన్ సాకుల పేరిట, నిధుల దారి మళ్లింపుతో నిలిచిపోయిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రస్తుతం కార్మిక కుటుంబాలకు ధీమా కల్పిస్తూ ప్రసూతి సహాయం కింద రూ. 20 వేలు, వివాహ కానుకగా రూ. 40 వేలు అందిస్తోంది. అలాగే ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం సంభవిస్తే రూ. 20 వేల సహాయం, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 60 వేలు అందించడంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు అందిస్తోంది.

### ఫ్యాక్టరీల భద్రతకు పెద్ద పీట

పారదర్శకత, బాధ్యత, భద్రత అనే మూడు సూత్రాలతో ఫ్యాక్టరీల శాఖను ప్రభుత్వం బలోపేతం చేసింది. ప్లాంట్లలో ప్రమాదాల నివారణకు జులై 2024లో ప్రత్యేక భద్రతా తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన 23 ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకుంది. కార్మికుల ప్రాణాలకు రక్షణగా సేఫ్టీ అలర్ట్, ఇన్సిడెంట్ అలర్ట్ వంటి వినూత్న కార్యక్రమాలను ప్రారంభించడమే కాకుండా, ప్రమాదకర రసాయన కర్మాగారాల పర్యవేక్షణకు కెమికల్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల సృష్టికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. జేఎన్‌టీయూ, ఎస్‌వీయూ వంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, 360 పరిశ్రమల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు, వందలాది మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా పారిశ్రామిక భద్రతలో ఏపీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది.

### ఈఎస్ఐ వైద్య సేవల్లో చారిత్రాత్మక మార్పులు

రాష్ట్రంలోని 15 లక్షల మంది ఇన్సూర్డ్ పర్సన్స్ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా భీమా వైద్య సేవల శాఖను ప్రభుత్వం పూర్తిగా ఆధునీకరించింది. అచ్యుతాపురంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన జరగగా, తిరుపతి ఆసుపత్రి పడకల సామర్థ్యాన్ని 100కు పెంచింది. గుంటూరు, కర్నూలు, శ్రీసిటీ, నెల్లూరు ప్రాంతాలలో కొత్త ఆసుపత్రుల కోసం భూములను కేటాయించారు. విశాఖపట్నంలో 50 సీట్లతో కూడిన ఈఎస్ఐ మెడికల్ కాలేజీ మంజూరు కావడం, అమరావతిలో 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలతో భవిష్యత్ వైద్య అవసరాలకు ఇప్పటి నుంచే కార్మిక శాఖ సన్నద్ధమవుతోంది. ఐదేళ్లుగా పెండింగులో ఉన్న శస్త్రచికిత్స సామగ్రి కొనుగోళ్లను రూ. 78 లక్షలతో పునరుద్ధరించి, సరికొత్త మొబైల్ యాప్‌ల ద్వారా ఔషధాల పంపిణీలో కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకతను తెచ్చింది. పెట్టుబడుల రాకతో పరిశ్రమలు వృద్ధి చెందడమే కాకుండా, కార్మికుల ప్రాణాలకు, ఆరోగ్యానికి ఢోకా ఉండకూడదనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సాగింది.

# మండుటెండల విజృంభణ!

## చిట్యాలలో 48.3 డిగ్రీలతో సీజన్ రికార్డు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఎండ తీవ్రత అత్యధికస్థాయికి చేరుకుంది. తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో ఆదివారం 48.3 డిగ్రీల సెల్సియస్ నమోదు కావడంతో ఈ సీజన్‌లో కొత్త రికార్డు నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా తణుకు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీలు నమోదయ్యాయి.

### 17 జిల్లాల్లో 174 మండలాలు అగ్నిగుండంగా..

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా, 17 జిల్లాల పరిధిలో 174 మండలాల్లో 44 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లాలో అత్యధికంగా 23 మండలాలు, తూర్పుగోదావరిలో 21, పశ్చిమగోదావరిలో 17, కృష్ణాలో 16, బాపట్లలో 15 మండలాల్లో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



### మరో మూడు రోజులు అప్రమత్తత అవసరం

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ మరో మూడు రోజులు ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందని హెచ్చరించారు. సోమవారం 29 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పులు; మంగళవారం 50 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 205 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### ఉత్తరాంధ్రలో వర్షాల సూచన

ఒడిశానుంచి ఉత్తరాంధ్ర వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో మార్కాపురం, ప్రకాశం, కర్నూలు, అనంతపురం సహా పలు జిల్లాల్లో



పిడుగులతో కూడిన తేలికపాటినుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడొద్దని హెచ్చరించారు.

### జాగ్రత్తలు తప్పనిసరి

ఉదయం 11నుంచి సాయంత్రం 4 మధ్య అనవసర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వృద్ధులు, గర్భిణులు, గుండె జబ్బులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని అధికారులు సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు పుష్కలంగా తీసుకోవాలని సూచించారు.




# అనునిత్యం కార్యకర్తలకు అండగా టీడీపీ

## విశాఖ-అనకాపల్లి జోన్ -1 కోఆర్డినేటర్ ఇచ్చాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అశోక్ వెల్లడి

విశాఖపట్టణం (చైతన్యరథం): విశాఖ-అనకాపల్లి జోన్ -1 కోఆర్డినేటర్ గా బాధ్యతలు స్వీకరించి మొదటి సారి ఈ రోజు తెలుగుదేశం పార్టీ విశాఖ పార్టీ కార్యాలయమునకు విచ్చేసిన బెందాలం అశోక్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి అయనను సత్కరించారు. ఇచ్చాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అశోక్ నూతనంగా విశాఖపట్నం అనకాపల్లి పార్లమెంటు కోఆర్డినేటర్‌గా మొదటిసారిగా జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ముఖ్యంగా దండాల అశోక్ క్రింద స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్యాడర్ ను సమాయత్తం చేసి జీవీఎంసీ ఎలక్షన్లో గాని భవిష్యత్తు ఎమ్మెల్యే ఎలక్షన్స్‌లో గాని పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీకి పండుగ అయిన ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసుకోబోతున్న మహానాడు మొట్టమొదటిసారిగా వెర్చువల్గా జరగబోతుందన్నారు. క్లస్టర్ స్థాయిలో ప్రతి ఒక్కరు కూడా ఎవరు వారి పరిధిలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎవరికి ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా అలగకుండా కక్షలు పెంచుకోకుండా నేరుగా నాకు తెలియజేస్తే సమస్య ను పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్, విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతమ్మరాజు సుధాకర్,మాజీ మేయర్ పీలా శ్రీనివాసరావు, జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ నజీర్, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యనిర్వ కార్యదర్శిలు కోరాడ రాజబాబు, పుచ్చా విజయ్ కుమార్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఈతలపాక సుజాత, సర్వసిద్ధి అనంతలక్ష్మి, వానపల్లిగాయత్రి పని కుమారి, మాజీ కార్పొరేటర్లు లేళ్ళ కోటేశ్వరరావు, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, గొల్ల గాని వీరారావు బుజ్జి,ఒమ్మి పోలరావు,మొల్లి లక్ష్మణరావు, ఆళ్ల శ్రీనివాసరావు, కోడూరు అప్పలనరసమ్మ, జిల్లా పార్టీ నాయకులు కరణం సత్య రావు, కోట నరేష్, బమ్మిడిఉమా, గరికిన ఎల్లయ్య, అబ్దుల్ అనీఫ్, విల్లూరి భాస్కరరావు, పిడుగు మంగ లక్ష్మి, పాత్ర ధర్మారావు, నక్కరాజు చిన్న రాము, నక్క కనకరాజు, గనగళ్ళ సత్య, కెదేపల్లివరలక్ష్మి,కార్పొరేషన్ డైరెక్టర్లు సీఎం రమణ, అనసూరి మధు, బుడిమూరి గోవింద్, విల్లురి చక్రవర్తి, దాసరి సత్యనారాయణ, పి జయరాజ్ జాన్, ఒమ్మి పోలరావు, మహమ్మద్ గౌస్, ఎర్నాగుల జగదీష్, మొల్లేటి కుమారస్వామి, తోట శ్రీదేవి,దాసరి శివశంకర్, తాడి వేణుకుమారి,అను సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు,



# మహానాడుకు ఘనంగా ఏర్పాట్లు

## హోం మంత్రి వంగలపూడి అనిత

పాయకరావుపేట (చైతన్యరథం): ఈసారి తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడును భారీ స్థాయిలో విజయవంతం చేద్దామని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. క్లస్టర్ స్థాయిలో జరగనున్న మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి అనిత పర్యటించారు. మే 27, 28 తేదీల్లో హైబ్రిడ్ పద్ధతిలో పాయకరావుపేట నియోజకవర్గంలో నిర్వహించే మహానాడు కల్యాణ మండపాలు, స్థలాలను పరిశీలించారు. అలాగే, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్ రాయవరం, కోటవురట్ల మండలాల్లో మహానాడు ఏర్పాట్లును అనిత పరిశీలించారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. యస్ రాయవరం మండలం పెదగుమ్ములూరులో రుద్రలక్ష్మి, సాయిశంకర్‌కు ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. మహానాడు అనేది కేవలం పార్టీ కార్యక్రమం కాదని తెలిపారు. తెలుగుదేశం బలం, త్యాగం, క్రమశిక్షణ, సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబమని అభివర్ణించారు. తెలుగుజాతి ప్రగతి, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వ్యాఖ్యానించారు. కోవిడ్ సమయంలో మహానాడును వర్చువల్‌గా ఏర్పాటు చేసుకున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

# లక్ష్య సాధన దిశగా ప్రభుత్వం అడుగులు



అనకాపల్లి (చైతన్యరథం): స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ కావడంతో గ్రామైక్య సంఘాల ద్వారా మహిళా సంఘాలకు చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2018 వరకు చెత్త నుంచి సంపద కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించింది. అప్పట్లో వ్యర్థాల నుంచి ఆదాయాన్ని సమకూర్చుకొని అనేక గ్రామ పంచాయతీలు ఆర్థిక పరిపుష్టిని సాధించాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక చెత్త నుంచి సంపద కేంద్రాలను నిర్వీర్యం చేసింది. కేంద్రాల నిర్వహణకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో క్రమంగా కేంద్రాలన్నీ మూత పడ్డాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చెత్త నుంచి సంపద కేంద్రాలకు మళ్లీ పునరుజ్జీవం పోయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో 646 గ్రామ పంచాయతీలు ఉండగా, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు 523 వరకు ఉన్నాయి. ఆయా కేంద్రాలలో 1,853 మంది క్లాప్‌మిత్రలు పని చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ఆధ్వర్యంలో వృథాగా మారిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను గాడిలో పెట్టే ప్రయత్నం చేసినా నేటికీ చాలా వరకు వినియోగానికి దూరంగానే ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేమి, ప్రజల్లో కొరవడిన చైతన్యం కారణంగా చాలా వరకు కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని వినియోగంలోకి తెచ్చి ఆదాయ మార్గాలను పెంపొందించే బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించనున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ఉమ్మడి ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద కేంద్రాలను వినియోగంలోకి తేనున్నారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామైక్య సంఘాల సభ్యులతో ఒప్పందాలు కుదుర్చుకొనేందుకు వారితో చర్చించనున్నారు. జిల్లాలో మొత్తం 1,277 గ్రామ సమాఖ్యలు ఉండగా, 39,781 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాల్లో 4,15,957 మంది సభ్యులున్నారు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకొనే మహిళలు స్వచ్ఛ సారథులుగా వ్యవహరిస్తే, ఆ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయనే ఉద్దేశంతో కేంద్రాల పర్యవేక్షణతో పాటు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టేందుకు ముందుకొచ్చే మహిళా సంఘాల సభ్యులకు కేంద్రాల నిర్వహణపై శిక్షణ ఇస్తారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, సంపద తయారీ కేంద్రాలలో తడి, పొడి చెత్త విభజన, వర్మీ కంపోస్టు తయారీ విధానాలను పర్యవేక్షించేలా శిక్షణ ఇవ్వనున్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయాన్ని మహిళా సంఘాలకు చేరేలా ప్రణాళిక అమలు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.



# ఘనంగా 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ

## పాల్గొన్న రచయిత బండారు దత్తాత్రేయ తదితరులు

విశాఖపట్నం (చైతన్యరథం): మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవిత ప్రస్థానాన్ని ఆవిష్కరించే 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఈ రోజు (ఆదివారం) విశాఖ మద్దిలపాలెంలోని కాకతీయ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దత్తాత్రేయ రాజకీయ జీవితం, ప్రజా సేవా, సామాన్య ప్రజలతో ఆయనకి ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఆత్మీయ అవలోకనం పుస్తకాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జీవీఎల్ నర్సింహారావు సహా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రజల మధ్య నుంచి ఎదిగి గవర్నర్ పదవికి వరకు చేరుకున్న దత్తాత్రేయ జీవిత ప్రయాణం యువతకు ఆదర్శప్రాయమని కంభంపాటి హరిబాబు అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో ఎదురైన అనుభవాలు, ప్రజల ఆశీర్వాదాలే తన జీవితానికి బలమని బండారు దత్తాత్రేయ అన్నారు. పుస్తకానికి 'ప్రజల కథే నా ఆత్మకథ' అనే పేరు పెట్టడం వెనుక కూడా అదే ఉద్దేశ్యం ఉందన్నారు.

# టీడీపీ బలోపేతానికి సువర్ణ అవకాశం

## ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే గోరంట్ల సమావేశం



రాజమహేంద్రవరం రూరల్ (చైతన్యరథం):పధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రూరల్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. గోరంట్ల కార్యాలయం నందు రూరల్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే గోరంట్ల సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యుగపురుషుడు, తెలుగువారి ఆరాధ్య దైవం, అన్న ఎన్టీఆర్ వారి జన్మదిన పురస్కరించుకొని పసుపు పండుగ భారీ జన సమీకరణతో జరుపుకుంటామని, ఈసారి వర్చువల్‌గా జరుపుకున్నప్పటికీ కూడా ప్రతి కార్యకర్త మహానాడు ను వీక్షించే విధంగా క్లస్టర్ వారీగా స్క్రీన్లను ఏర్పాటు చేసి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ జరుపుకుంటున్నామని, క్లస్టర్ స్థాయిలో పార్టీ బలోపేతానికి ఇదో సువర్ణ అవకాశం అని అన్నారు. రూరల్ నియోజకవర్గంలో 11 క్లస్టర్లు ఉన్నాయని, ఈనెల 27 28 తేదీలలో జరిగే డిజిటల్ మహానాడు కార్యక్రమంలో క్లస్టర్ వారీగా భారీ ఎత్తున కార్యకర్తలందరూ పాల్గొని మహానాడుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రాం కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, అన్నందేవుల చంటి, కురుకూరు కిషోర్, పిన్నమ్మరెడ్డి ఈశ్వరుడు, ప్రత్తిపాటి రామారావు చౌదరి, చెల్లుబోయిన శ్రీనివాస్, కామిని భాస్కర్, తలారి మూర్తి, గంగిన నాని, శీలం గోవిందు, రొంపిచర్ల అంటోనీ, మద్దా మణి, పిల్ల తనుజ, గంగిని జాహ్నవి, ఆళ్ల ఆనందరావు, దండమూడి తేజ, వాసంశెట్టి బాలాజీ, ఐటీడీపీ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.




# ప్రతిష్టాత్మకంగా మహానాడు

## టీడీపీ కార్యకర్తలకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి పిలుపు

కొవ్వూరు (చైతన్యరథం): ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు క్లస్టర్ కన్వీనర్లు, క్లస్టర్ కో–కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, బూత్ కో–కన్వీనర్లు, పార్లమెంట్, నియోజకవర్గం, గ్రామ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 27, 28 తేదీలలో జరిగే మహానాడును ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ వారీగా నిర్వహించనున్న మహానాడుకు నియోజకవర్గం నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పార్టీ ఐక్యత, బలాన్ని చాటాలని కోరారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచే కృషి చేయాలని, ప్రతి నాయకుడు తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలు ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ఇక వారానికో సారి వార్డుల్లో పర్యటన

## రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కూటమి క్యాడర్‌ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో "మన వార్డులో మన ఆదిరెడ్డి" పేరుతో వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వారానికి రెండు రోజులు రెండు వార్డుల్లో పర్యటిస్తూ అధికారులతో సమీక్షలు, కార్యకర్తలతో ముఖాముఖి, కార్యకర్త ఇంట్లో బస, శానిటేషన్ పరిశీలనలు నిర్వహిస్తానని వెల్లడించారు. తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సిఎంఆరఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో సిటీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా సమీక్ష సమావేశంలో రాష్ట్రంలోని నియోజకవర్గాల ర్యాంకింగ్‌లో రాజమహేంద్రవరం సిటీ మొదటి ఆరు స్థానాల్లో నిలిచిందని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారని ఈ సందర్భంగా వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓటు శాతం కంటే మరో 8 శాతం ఓట్ షేర్ పెరగడం కూటమి ప్రభుత్వం చేసిన పనులపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. కేవలం అభివృద్ధి కార్యక్రమాల వల్లే ఓట్ షేర్ పెరిగిందని తాను భావించడం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల క్యాడర్ కష్టపడి పని చేయడం, నాయకత్వం సమన్వయంతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఒక్కడి వల్ల రాజకీయ వ్యవస్థ నడవదని, కూటమి క్యాడర్ కృషి ఎప్పటికీ మరువలేనిదని చెప్పారు. కార్యకర్తల కష్టం, కమిట్మెంట్‌ను గుర్తించి వారికి మరింత దగ్గరయ్యే ఉద్దేశంతోనే కొత్త కార్యక్రమాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వారానికి రెండు రోజులు రెండు వార్డుల్లో పర్యటిస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా... రెండు వార్డుల మధ్య ప్రాంతంలో సమీక్ష సమావేశం, పోలీస్, మున్సిపల్, శానిటేషన్, రెవెన్యూ, వాటర్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. భవిష్యత్ అవసరాలను గుర్తిస్తామన్నారు. డ్రైనేజీ, రోడ్లు, నీటి సమస్యలు, శానిటేషన్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అధికారులు మాత్రమే కాకుండా కార్యకర్తల మాట కూడా వినిపించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. "కార్యకర్త కింద ఉండకూడదు, నాయకుడిగా ఎదగాలి" అనే భావనతో కార్యకర్తలతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి పార్టీల్లో ఎవరు గుర్తింపు కోల్పోయారో, ఎవరికీ అవకాశాలు ఇవ్వాలో ప్రత్యక్షంగా తెలుసుకుని వచ్చే మూడు సంవత్సరాల్లో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కేలా కృషి చేస్తాన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి కూటమిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.

మన వార్డులో మన ఆదిరెడ్డి కార్యక్రమంలో భాగంగా కార్యకర్త లేదా నాయకుడి ఇంట్లో రాత్రి బస చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. రాత్రి కార్యకర్తలతో భోజనం చేసి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకుంటానన్నారు. ఉదయం శానిటేషన్ డ్రైవ్, వాటర్ సప్లై పరిస్థితులపై పరిశీలన నిర్వహిస్తానని చెప్పారు. రాజమహేంద్రవరం చరిత్రలో ఏ ప్రజాప్రతినిధి కూడా చేపట్టని విధంగా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రాంతాన్ని బట్టి వ్యాపారులు, మహిళలు, డాక్టర్లు తదితర వర్గాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడించారు. "మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు మహిళలతో ప్రత్యేక చర్చలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమం ఓట్ల కోసం కాదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎన్నికలకు ఇంకా మూడు సంవత్సరాల సమయం ఉందని, ప్రజా సమస్యల పరిష్కారం, కూటమి క్యాడర్‌ను బలోపేతం చేయడానికే ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. "మాకు పోటీ ఎవరూ లేరు... మాకు మేమే పోటీ" అన్న భావనతో లక్ష మెజారిటీ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. నగరంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకత్వాన్ని కలుపుకుంటూ సుమారు 300 రాజకీయ పదవులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. వాటిలో భాగంగా ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ పదవి, 9 రాష్ట్ర డైరెక్టర్ పోస్టులు, ఆర్యాపురం బ్యాంకులో 13 మంది డైరెక్టర్లు, జాంపేట బ్యాంకులో 15 మంది నాయకులకు అవకాశాలు, చాంబర్‌లో 24 మందికి గౌరవం, 14 ఎండోమెంట్స్ కమిటీల్లో 142 మందికి పదవులు, అర్బన్ హెల్త్ సెంటర్లలో చైర్మన్ పోస్టులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడించారు. ఇంకా రూ. 2,80,00,000 విలువైన 138 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్లు మంజూరు అవుతున్నాయని, జూన్ 12న వాటి పంపిణీ కూడా చేపడతామని ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం పర్యటనకు సంబంధించి మీడియా మిత్రులు వివరాలు అడగ్గా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పందించారు. సోమవారం పుష్కర ఘాట్ నుంచి బోటు ద్వారా కోట్లింగాల రేవు, నల్లా ఛానల్ ప్రాంతాల్లో గోదావరి కాలుష్యం, పుష్కర పనులను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పుష్కర పనులపై సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు.

### డిజిటల్ మహానాడు ఏర్పాట్లు :

మే 27, 28 తేదీల్లో డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం సిటీలో 10 క్లస్టర్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో బూత్ ఏజెంట్లు, యూనిట్ ఇంచార్జులు, కుటుంబ సాధికారత సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా పెద్ద ఎత్తున జిల్లా మహానాడు నిర్వహించకుండా స్థానికంగా డిజిటల్ విధానంలో కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కొత్తగా వేస్తున్న స్టోన్స్ జారుతున్నాయని అడగ్గా కాంట్రాక్టర్ తమతో ఇష్టానుశారంగా మాట్లాడారన్న విషయాన్ని కొందరు మీడియా మిత్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంట్రాక్టర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది కూటమి ప్రభుత్వం... మీడియాతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి... మరోసారి నోరు జారితే ఊరుకునేది లేదు" అని హెచ్చరించారు. రాజస్థాన్ నుంచి తెచ్చిన స్టోన్స్ నీరు పడితే జారుతున్నాయని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి మాత విగ్రహం ఎదురుగా ఫౌంటెన్ ఏర్పాటు అవసరమా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె కూడా అసహనం వ్యక్తం చేశారని తెలిపారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు మజ్జి రాంబాబు, నక్కా చిట్టిబాబు, కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, అత్తి సత్యనారాయణ, వై శ్రీను, ఉప్పులూరి జానకీ రామయ్య, నిమ్మలపూడి గోవింద్, బుడ్డిగ రవి, కొల్లి బుజ్జి, ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, సయ్యద్ అప్పర్సీ, జక్కంపూడి అర్జున్, శెట్టి జగదీష్, కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, అరుగు ధన్‌రాజ్, మళ్ల వెంకటరాజు, కోసూరి చండీప్రియ, దాస్యం ప్రసాద్, ఈతలపాటి రవి, కేబుల్ మురళి, బేసరి చిన్ని, జవ్వాది విజయలక్ష్మి, మీసాల నాగమణి, బోను ఈశ్వరి, తుల్లి పద్మ, కానేటి కృపామణి, మోతా నాగలక్ష్మి, బత్తుల కిరణ్‌బాబు, విశ్వనాధరాజు, అక్కిరెడ్డి ప్రసాద్, బాషా లిమ్రా, కోర్పు రామారావు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజమే లక్ష్యం!

**డ్రగ్స్ పై దండయాత్ర 3.0'.. అవగాహన సదస్సు, ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే, శ్రీరాం తాతయ్య, డీసీపీ లక్ష్మీనారాయణ**






జగ్గయ్యపేట (చైతన్యరథం): యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా జగ్గయ్యపేట పట్టణంలో భారీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సీఐ పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం కోదాడ రోడ్డులోని సత్య ఫంక్షన్ హాల్ వేదికగా "డ్రగ్స్ రహిత జగ్గయ్యపేట పట్టణం" అనే సంకల్పంతో "డ్రగ్స్ పై దండయాత్ర 3.0" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ డీసీపీ బీ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గంజాయి రహిత సమాజ స్థాపన కోసం రూరల్ జోన్ 3పరిధిలోని ప్రతి గ్రామాన్ని జల్లెడ పడుతున్నామని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ నిరంతర నిఘా, ముమ్మర తనిఖీల ఫలితంగా రూరల్ జోన్ పరిధిలో ఇప్పటివరకు 70 గ్రామాలను గంజాయి రహిత గ్రామాలుగా ప్రకటించినట్లు వెల్లడించారు. ఇందులో నందిగామ సబ్ డివిజన్ పరిధిలో 57, మైలవరం సబ్ డివిజన్ పరిధిలో 13 గ్రామాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాల నివారణకు కేవలం పోలీసుల చర్యలే సరిపోవని, ప్రజల సహకారం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ లేని నవ సమాజ నిర్మాణంలో పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని కొనియాడారు. డ్రగ్స్, ఆల్కహాల్ సేవించడం వల్లే మందు వల్లే ఎక్కువ శాతం నేరాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తమ కెరీర్‌పై దృష్టి పెట్టాలని, సమాజంలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం పూర్తిగా పాడైపోవడమే కాకుండా కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతుంటే వాళ్ళ తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇప్పించాలని ఎమ్మెల్యే సూచించారు. జరిమానా విధించడం కన్నా కౌన్సెలింగ్ తోనే సత్ఫలితాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ వక్తలు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత, విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవడమే కాకుండా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు పోలీసులు తీసుకుంటున్న ఈ చొరవ అభినందనీయమని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ తీసుకొని దొరికితే కోర్టులో పడే కఠిన శిక్షల గురించి వివరించారు.

**ఐ లవ్ జగ్గయ్యపేట పోలీస్**

"జగ్గయ్యపేట మున్సిపాలిటీ తరపున మేమంతా ఇక్కడి పోలీసుల లవ్ లో పడ్డాం".. జగ్గయ్యపేట పోలీసులు చాలా బ్యూటిఫుల్‌గా పని చేస్తున్నారు" అని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ "జగ్గయ్యపేట పోలీసులు ఎంత బ్యూటిఫుల్‌గా ఉన్నారో.. వాళ్లు వాడే జీప్ మాత్రం ఎన్నేళ్లయినా మారడం లేదు" అని చమత్కరించారు. పాత జీపుతోనే ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే కొత్త జీపును సమకూర్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. జగ్గయ్యపేట పట్టణం అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉండటం వల్ల ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ప్రస్తుతమున్న సిబ్బంది సరిపోవడం లేదని, జగ్గయ్యపేటకు అదనపు పోలీస్ సిబ్బందిని కేటాయించాలని ఆయన వేదికపై ఉన్న ఉన్నతాధికారులను కోరారు. అవగాహన సదుస్సుకు ప్రజలు, యువకులు భారీగా తరలివచ్చారు. జీవితంలో మత్తు పదర్థాలు వాడనని అందరితో ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో నందిగామ ఏసీపీ చలసాని శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మునిసిపల్ కమిషనర్ కృష్ణమోహన్, కౌన్సిలర్లు, బేజీపీ నాయకులు నోముల రఘు, ప్రముఖ న్యాయవాదులు సామినేని వెంకటేశ్వరరావు, జూనెబోయిన శ్రీనివాసరావు, ప్రభుత్వాస్పత్రి వైద్యులు డాక్టర్ హరీష్, జగ్గయ్యపేట, చిల్లకల్లు ఎస్సైలు రాజు, శంకర్, సూర్య శ్రీనివాస్, మణికంఠతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## జనగణన విధుల్లో నిర్లక్ష్యం
# పది మంది ఆర్పీల సస్పెన్షన్

కృష్ణా జిల్లాలోని తాడిగడప మున్సిపాలిటీలో జనగణన విధుల్లో నిర్లక్ష్యం వహించిన 10 మంది ఆర్పీలపై (రిసోర్స్ పర్సన్స్) జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విధులకు గైర్హాజరైన 10 మంది ఆర్పీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 30 మంది ఆర్పీలను జనగణన కార్యక్రమాల కోసం నియమించినట్లు అధికారులు తెలిపారు. అయితే విధుల్లో నిర్లక్ష్యం, గైర్హాజరు కారణంగా 10 మంది పనితీరుపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని మెప్మా పీడీకి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై మరిన్ని చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జనగణన వంటి కీలక ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సొంత జిల్లాలో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన

నెల్లూరు (చైతన్యరథం): జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నెల్లూరు నగరంలోని పరమేశ్వరనగర్ వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న కార్పొరేట్ స్కూల్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో కార్పొరేట్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. పేద ముస్లిం పిల్లలకు ఎంతో మేలు జరుగుతోందని.. స్విమ్మింగ్ పూల్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వ్యాఖ్యానించారు. నగరంలో పలు మున్సిపల్ స్కూళ్లను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏపీలోని 123 మున్సిపాల్టీల్లో రూ.14వందల కోట్లతో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# విమానాశ్రయంతోనే విద్యావాణిజ్య కేంద్రానికి మహర్దశ

**ఎయిర్‌పోర్టు కోసం ఎదురు చూస్తున్న తాడేపల్లిగూడెం ప్రజలు**

తాడేపల్లిగూడెం (చైతన్యరథం): రూరల్ మండలంలో విమానాశ్రయం ఏర్పా టుపై ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు ఆశతో ఎదురు చూస్తున్నారు. వాణిజ్య, విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంలో విమానాశ్రయం ఏర్పాటైతే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతున్నారు. రూరల్ మండలంలోని వెంకట్రామన్నగూడెం, జగ్గన్నపేటలో విమానాశ్రయం కోసం ప్రతిపాదించిన 1,123 ఎకరాల భూమిని కేంద్ర బృందం గురువారం పరిశీలించిన విషయం తెలిసిందే. ఇక్కడ భూములు అనుకూలంగా ఉన్నట్టు గుర్తించారు. అయితే ఐదు కిలీమీటర్ల రన్‌వే ఉండాలంటూ కేంద్ర బృందం ప్రతిపాదించింది. దానికోసం అధికంగా భూములుండాలి. టెర్మినల్, ఇతర అవసరాలకు భూమి అవసరం కానుంది. ఆ మేరకు డి జైన్ రూపొందించాలని కేంద్ర బృందం సూచించి నట్టు సమాచారం. అధికారులు ఆ దిశగా డిజైన్ సిద్ధం చేస్తున్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ డిజైన్ తీసుకుని ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర బృందం ఇక్కడ రహదారులు, ఎత్తయిన ప్రదేశాలు, సమీపంలో ఉండే నివాసాలు, తదితర విషయాలను సేకరించింది. ఏపీ నిట్‌తో పాటు, ఆక్వా రంగం, విమానాశ్రయం ఏర్పాటైతే దానికి సమీపంలో ఉండే 30 లక్షల జనాభా తదితర అంశాలను అధికారులతో పాటు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కేంద్ర బృందం దృష్టికి తీసుకువెళ్లారు. వెంకట్రామన్నగూడెం, జగ్గన్న పేటలో ఇప్పటికే 1123 ఎకరాల భూములను విమానాశ్రయం కోసం గుర్తించారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో విమానాశ్రయానికి కేంద్ర బృందం సానుకూ లత వ్యక్తం చేసినట్టు సమాచారం. అక్కడ జీడిమామిడి పంట అధికంగా ఉంది. ఆ లెక్కన జిల్లాలో ఆక్వా రంగం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులకు అవ కాశం ఉంటుంది. ఒకవైపు కార్గో, మరోవైపు పౌరవిమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు అనుకూలంగా ఉండనుంది. ఇదే విషయాన్ని కేంద్ర బృందా నికి జిల్లా అధికా రులు వివరించే ప్రయత్నం చేశారు. అయితే కొత్తగా ఐదు కిలోమీటర్లు రన్‌వేకు సరి పడేలా భూముల డి జైన్‌ను రూపొందిం చాలని కేంద్ర బృందం సూచిం చింది. భూ సేకరణ విషయం కూడా చర్చకు వచ్చినట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వమే విమానాశ్రయాలకు భూములు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే తాడేపల్లిగూడెంలో కేంద్ర ప్రభుత్వమే సహకరించాలంటూ ఎమ్మెల్యే బొలిశెట్టి కేంద్ర బృందాన్ని కోరారు. తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉంది. కేంద్ర కమిటీ నివేదికే ఇప్పుడు కీలకం కానుంది. ఐదు కిలోమీటర్ల రన్‌వేకు తగ్గట్టుగా భూములు, డిజైన్‌ను తయారు చేసి కేంద్ర బృందానికి పంపనున్నారు. తదుపరి బృందం ఇచ్చే నివేదిక ఆధరంగా కేంద్రప్రభుత్వం విమానాశ్రయ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనుంది. కొన్నేళ్ల నుంచి విమానాశ్రయం ఏర్పాటుపై చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా కేంద్ర బృందం రావడం, రాష్ట్ర ప్రభుత్వం భూములను గుర్తించడం వంటి అంశాలు విమానాశ్రయ ఏర్పాటుకు మరో ముందడుగుగా అంతా భావిస్తున్నారు.





# కార్యకర్తలకు మరింత చేరువగా సమావేశాలు

**మండల స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వెల్లడి, పాల్గొన్న మంత్రి డాక్టర్ డోల**



ఒంగోలు (చైతన్యరథం): టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు రామ్ నగర్ 2వ లైన్ లోని మాగుంట కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఉగ్ర నరసింహా రెడ్డి అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పరిచయ కార్యక్రమం జరిగింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఇంధన పొదుపు అంశాల పై భారత ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం మేరకు నెల్లూరులో పెద్ద ఎత్తున నిర్వహించాలనుకున్న మహానాడును పార్టీ అధిష్టానం రద్దు చేసిందని అందులో భాగంగానే క్లస్టర్ పరిధిలో మహానాడు నిర్వహించి కార్యకర్తలకు మరింత దగ్గరయ్యేలా నిర్ణయం తీసుకుందని ఉగ్ర నరసింహా రెడ్డి తెలియజేశారు. మే 27, 28న క్లస్టర్ల వారీగా హైబ్రిడ్ ఆన్లైన్ విధానంలో మహానాడు కార్యక్రమం నిర్వహణపై మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో మాట్లాడటం జరిగింది. మహానాడు నిర్వాహణ పై ముందుగా ప్రతి క్లస్టర్ లో మే 25న సమావేశం ఏర్పాటు చేసుకొని క్లస్టర్ వారిగా మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





ఒంగోలులో నూతనంగా నిర్మిస్తున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం పనులను పరిశీలించిన కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, నాయకులు

# ఈ సారి ఎన్నికల్లో జగన్ పార్టీకి జీరోనే దిక్కు

## మంత్రి నారాయణ ఫైర్



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తచరిత్ర ఎవరిదో ఏపీ ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. జగన్ అండ్ కో అసత్యాలు మాట్లాడేస్తే జనం నమ్మరని అన్నారు. రక్తచరిత్ర తెలుసు కాబట్టే గత ఎన్నికల్లో వైసీపీని 11సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. ఈ సారి జీరో తప్పదని హెచ్చరించారు. తమ ప్రభుత్వంపై కావాలని జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఎందుకు వినియోగించలేదని ప్రశ్నించారు. చివరకు స్వచ్ఛభారత్ నిధులను కూడా వినియోగించలేదని ఆగ్రహించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించి, నిజాయతీగా పోస్టులు కేటాయించారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై జగన్ అండ్ కో విమర్శలు చేయడం దారుణమని దుయ్యబట్టారు. హైబ్రిడ్ ద్వారా మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో మహానాడు మాదిరిగానే తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని చెప్పారు. కచ్చితంగా కార్యకర్తలకు మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. ఆదివారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నెల్లూరు నగరంలోని పరమేశ్వరనగర్ వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న కార్పొరేట్ స్కూల్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో కార్పొరేట్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. పేద ముస్లిం పిల్లలకు ఎంతో మేలు జరుగుతోందని.. స్విమ్మింగ్ పూల్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వ్యాఖ్యానించారు. నగరంలో పలు మున్సిపల్ స్కూళ్లను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏపీలోని 123 మున్సిపాల్టీల్లో రూ.14వందల కోట్లతో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



# తిరుమల విరోధి భూమనను అరెస్టు చేయాలి

**కరుణాకర్‌రెడ్డి ఇంటి ముట్టడి యత్నంలో హిందూ సంఘాల డిమాండ్**

తిరుపతి (చైతన్యరథం): తిరుపతిలోని శిల్పారామం దగ్గర తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన ఇంటి ముట్టడికి హిందూ సంఘాలు యత్నించాయి. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. శాంతియుత నిరసనను అడ్డుకోవటం ఏంటని హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఓ సాధువు మాట్లాడుతూ.. 'తిరుమల రాజకీయాలకు అతీతమైన క్షేత్రం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరికీ వెంకటేశ్వరస్వామితో అనుబంధం ఉంది'.. 'భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారు. అదృష్టం కొద్దీ ఆయన రెండు సార్లు టీటీడీకి చైర్మన్ అయ్యారు. అలాంటి ఆయన వెంకటేశ్వర స్వామి సేవలో ఉండాలి. కానీ, తిరుమలను రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. ఆయన చేసిన పాపాలకు వెంకటేశ్వర స్వామికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. సాధు, సంతులను చూసైనా భూమనలో మార్పు వస్తుందని కోరుకుంటున్నాము. కచ్చితంగా క్షమాపణ చెప్పాల్సిందే' అని డిమాండ్ చేశారు. కాగా, సాధువులు రోడ్డుపైకి వస్తే దాడి చేసేందుకు వైసీపీ శ్రేణులు కుట్ర చేసినట్లు తెలుస్తోంది.




## నెల్లూరు, ఒంగోలు, విజయవాడ మీదుగా

# వేసవి ప్రత్యేక రైళ్లు

నెల్లూరు (చైతన్యరథం): వేసవి సెలవుల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం తాంబరం, సంత్రాగచ్చి, తాంబరం, బోడినాయకనూరు మధ్య ప్రత్యేక రైళ్లు నడుపనున్నారు. నెం.06075 తాంబరం-సంత్రాగచ్చి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26, మే 2వ తేదీల్లో తాంబరం నుంచి ఉదయం 10.15 గంటలకు బయల్దేరి మరుసటిరోజు సాయంత్రం 6.30 గంటలకు సంత్రాగచ్చి చేరుకుంటుంది. మరుమార్గంలో, నెం.06076 సంత్రాగచ్చి-తాంబరం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27, జూన్ 3వ తేదీల్లో సంత్రాగచ్చిలో రాత్రి 9.30గంటలకు బయల్దేరి మూడోరోజు ఉదయం 10.30 గంటలకు తాంబరం చేరుకుంటుంది. ఈరైళ్లు చెన్నై ఎగ్మూర్, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరం, పలాస, ఖుర్దా రోడ్డు మీదుగా నడుస్తాయి. ఈ రైళ్ల ముందస్తు రిజర్వేషన్ శుక్రవారం ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుందని దక్షిణ రైల్వే తెలిపింది. నెం.06059 తాంబరం-బోడినాయకనూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23,30, జూన్ 6,13 తేదీల్లో తాంబం నుంచి రాత్రి 10.30 గంటలకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం 11.15 గంటలకు బోడినాయకనూరు చేరుకుంటుంది. మరుమార్గంలో, నెం.06060 బోడినాయకనూరు-తాంబరం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,31, జూన్ 7,14 తేదీల్లో బోడినాయకనూరు నుంచి సాయంత్రం 4.45 గంటలకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం 6.30 గంటలకు తాంబరం చేరుకుంటుంది.



# కష్టాల్లో పేదలు పిలిస్తే పలికే పార్టీ తెలుగుదేశం



రాప్తాడు (చైతన్యరథం): ప్రజలకు, కార్యకర్తలకు కష్టం వచ్చిందంటే తక్షణమే స్పందించేది తెలుగుదేశంపార్టీ అని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్థానిక అతిథిగృహంలో శనివారం రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 23నెలల్లో 1290 మందికి రూ.9.82కోట్ల మేర సహాయం అందిచారన్నారు. సైకో పాలనలో ఏనాడూ ప్రజలకు సాయం అందించిన పాపాన పోలేదన్నారు. మహానాడును విజయవంతం చేయాలి: ఈనెల 27,28 తేదీలలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈ సారి వర్చ్యువల్‌గా మహానాడు ఉంటుందని, ప్రతి క్లస్టర్ పరిధిలో కార్యకర్తలు పాల్గొనాలన్నారు. మండల నాయకులు, క్లస్టర్ ఇనచార్జ్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని ఎల్ఈడీ స్క్రీన్లుఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలన్నారు. రామ్మూర్తినాయుడు, సుధాకర్‌చౌదరి, సుధాకర్, యాతంపోతలయ్య, మంగాపురం ముత్యాలు, ఆవుల ముత్యాలు, అక్కులప్ప, నాగేశంనాయుడు, ఈడిగ శ్రీనివాసులు, పేపర్‌శీన, చిత్తరంజన, బ్రహ్మ, గంగిరెడ్డి, విశ్వనాథ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీత

**కనగానపల్లి:** మండల కేంద్రంలోని రెడ్డివారికుంట చెరువు మరమ్మతు పనులు త్వరతగిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. రెండేళ్లక్రితం కురుసిన భారీ వర్షానికి చెరువుకట్ట తెగిన విషయం తెలిసిందే. చెరువు మరమ్మతులకు ఎమ్మెల్యే డీఎంఎఫ్ గ్రాంట్ ద్వారా రూ.86లక్షలు మంజూరు చేయించారు. పనులను శనివారం ఆమె పరిశీలించి త్వరతగిన పూర్తిచేయాలన్నారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, పనులు పూర్తి అయిన అనంతరం హంద్రీనీవా కాలువ ద్వారా చెరువు నింపుతాన్నారు. అనంతరం ఆమె తగరకుంటలో టీడీపీ నాయకుడు బసినేపల్లి క్రిష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల క్రిష్ణారెడ్డి భార్య సీతమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె వెంట రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన బోయపాటి సుధాకర్ చౌదరి, మండల కన్వీనర్ యాతం పోతలయ్య, మాజీ సర్పంచులు అంకె రామక్రిష్ణ, మాధవరాజు, స్వాతి, వన్నూరప్ప, శ్రీనాథ్‌చౌదరి, సూరి, బొమ్మయ్య పాల్గొన్నారు.



## ఆర్థికమంత్రి పయ్యావుల ఇలాకాలో

# పకడ్బందీగా మహానాడు కమిటీల నియామకం

విడపనకల్లు (చైతన్యరథం): మండలంలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించే మహానాడు నిర్వహణపై గడేకల్లు గ్రామంలో క్లస్టర్-1 సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ విడపనకల్లు మండలంలో రెండు క్లస్టర్లు ఉన్నాయని, వాటి పరిధికి సంబంధించి గడేకల్లు, విడపనకల్లులో మహా నాడు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహానాడు నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమలింగప్ప, శ్రీనివాసులు, సీతారాముడు, త్యాగరాజు, శ్రీనివాస్‌చౌదరి, సర్మాస్, కమ్మన్న, ఎం నారాయణ తదితరులు పాల్గొన్నారు. బెళుగుప్ప: టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతిని పురస్క రించుకుని మండలంలో ఈ నెల 27,28 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడు వేడుకలను పండుగలా జరుపుకుందామని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. మహానాడు నిర్వహణపై శనివారం టీడీపీ స్థానిక కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండలంలోని రెండు క్లస్టర్లకు సంబంధించి తగ్గుపర్తి, విరుపాపల్లిల్లో మహానాడు జరపాలని నిర్ణయించారు. సొంత ఖర్చులతో నిర్వహించేందుకు ముందుకొచ్చారు. నాయకులు పెద్ద తిప్ప య్య, తగ్గుపర్తి, రాధాకృష్ణ, మల్లికార్జున, విరుపాపల్లి రాధా కృష్ణ, సునీల్, తిమ్మప్ప, రాము, ప్రసాద్, కంచి రాముడు, నరసాపురం వెంకటేశు లు, తిమ్మప్ప, ఓబులేష్, యర్రిస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. కణేకల్లు: మండలంలోని మాల్యం క్లస్టర్‌లో మహానాడు నిర్వహణ కు టీడీపీ నాయకులు శనివారం స్థల పరిశీలన చేశారు. టీడీపీ మండల కన్వీనర్ వన్నారెడ్డి, క్లస్టర్ ఇనచార్జ్ మారుతి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఈ నెల 27, 28 తేదీలలో జరిగే మహానాడును స్క్రీన్ల ద్వారా చూపిచేందుకు కార్యకర్తలకు కావాల్సిన ఏర్పాట్ల గురించి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కళేకుర్తి సుదర్శన, ఎంపీటీసీ నరేంద్ర, షేక్‌ముజ్జు, శరభనగౌడ్, ప్రభాకర్, జయరాంచౌదరి, జలంధర్‌రెడ్డి, హరి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాలం కలిసొచ్చింది

ఒంగోలు (చైతన్యరథం): ఉమ్మడి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో కంది, రబీలో శనగ పంటలు అపరాలలో ప్రధానమైనవి. ఎప్పటి లాగే గతేడాది కూడా విస్తారంగా ఆ పంట లను రైతులు సాగు చేశారు. ఉత్పత్తులు చేతికి వచ్చే నాటికి ధరలను వ్యాపారులు గణనీ యంగా తగ్గించి వేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా ఇవ్వలేదు. అధికార వర్గాల అంచనా ప్రకారం 2025-26 పంట కాలంలో జిల్లాలో సుమారు 92 వేల మెట్రిక్ టన్నుల కందులు, మరో 52వేల మెట్రిక్ టన్నుల శనగల ఉత్పత్తి జరిగింది. సంక్రాంతి నాటికి కందులు ఇళ్లకు చేరాయి. ఫిబ్రవరి తొలి వారానికి శనగలు వచ్చాయి. ఆ సమయంలో క్వింటా కందుల ధర రూ.7వేలు, శనగల ధర రూ.5వేల లోపుగా ఉంది. అది సాధారణంగా వాటికి ఉండాల్సిన ధరల కన్నా క్వింటాకు వెయ్యి రూపాయలకు పైన తక్కువ. అంతేగాక వ్యాపారులు కొనేందుకు కూడా అంతగా ఆసక్తి చూపలేదు. దీంతో రైతుల్లో అయోమయం నెలకొంది. ఆ పరిస్థితుల్లో ప్రభుత్వ మద్దతు ధరకు వాటిని కొనుగోలు చేసేందుకు ఉపక్రమించింది.

### కొన్న వాటికి డబ్బులు జమ

పూర్వపు జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో కందుల కొనుగోళ్లకు 45 కేంద్రాలు, శనగల కొనుగోలుకు 60 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని మార్క్‌ఫెడ్ ద్వారా స్థానికంగా ఆయా ప్రాంతాల్లో పీఏసీఎస్‌లు, ఇతర సహకార సంస్థల ద్వారా ప్రారంభించారు. అప్పుడు కందులు క్వింటా రూ.8వేలు, శనగలు క్వింటా రూ.5,875 మద్దతు ధరగా ఉంది. ఆ ప్రకారం ఫిబ్రవరి 4 నుంచి కందులు, అదే నెలాఖరు నుంచి శనగల కొనుగోళ్లు చేపట్టారు. అలా గత వారం వరకు 8,581 మంది రైతుల నుంచి సుమారు రూ.133.20 కోట్లతో 16,650 టన్నుల కందులు, అలాగే 4,719 మంది రైతుల నుంచి రూ.74 కోట్లతో 12,593 క్వింటాళ్ల శనగలు కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి కందుల రైతులకు రూ.125 కోట్లు, శనగ రైతులకు రూ.67కోట్లు చెల్లింపులు కూడా జరిగాయి. మిగిలిన రూ.15కోట్లు ఈ వారంలో జమ అవుతాయని సమాచారం. ఇలా పరిమాణం రూపంలో చూస్తే పండిన పంటలో ప్రభుత్వం కొనుగోలు చేసింది పరిమితమే అయినప్పటికీ ఆ ప్రభావం మొత్తం రైతాంగానికి ఉపకరించింది.

### రైతుకు దక్కిన గిట్టుబాట ధర

### మార్కెట్‌లో పెరిగిన ధరలు

కందుల కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ చేపట్టే నాడు మార్కెట్లో క్వింటా రూ.7వేలు ఉండగా రూ. 8వేలకు ప్రభుత్వం కొనుగోలు చేసింది.

దీంతో మార్కెట్లో క్రమంగా వాటి ధరలు పెరిగాయి. ప్రస్తుతం మార్కెట్లో క్వింటా రూ.8వేలకు కొనుగోళ్లు జరుగుతున్నాయి. అలాగే క్వింటా రూ.5వేలు ఉన్న శనగల ధర ప్రస్తుతం రూ.5,800 నుంచి రూ.6వేలకు చేరింది. శనగ ధర పెరుగుదలకు యుద్ధం ప్రభావంతో విదేశీ దిగుమతులు తగ్గడం కూడా మరో కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ధర మరికొంత పెరుగుతుందని సమాచారం. మొత్తం మీద రెండు ప్రధాన పంటలను ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం వల్ల ప్రత్యక్షంగా కొద్దిమంది రైతులకు లాభించినా ఆ ప్రభావం వల్ల పరోక్షంగా జిల్లాలోని వేలాదిమంది రైతులకు ఉపకరించింది.

# గుంతకల్లులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

గుంతకల్లు (చైతన్యరథం): పట్టణంలోని గంగా నగర్, హనుమేష్ నగర్‌లో శనివారం కలెక్టర్ ఒ. ఆనంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. పట్టణంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ హాజరయ్యారు. ఆయనను కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్ మర్యాద పూర్యకంగా కలిశారు. అనంతరం కలెక్టర్ స్థానిక గంగానగర్, హను మేష్ నగర్‌లో పర్యటించారు. అక్కడ నివాసాల మధ ఉన్న ఓపెన సైట్, వేకెంట్ ల్యాండ్‌లను ఆయన పరిశీలించారు. ఆ స్థలాలను యజమానులు శుభ్రం చేసుకోవాలని లేని పక్షంలో వారికి జరిమానా వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, ఏఈ హరికృష్ణ, శానిటరీ ఇనస్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.





## వేటాడినా కోడి దొరక్క

# ఉసూరుమని వెను తిరిగిన చిరుత

శ్రీశైలం (చైతన్యరథం): మండలంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. సున్నిపెంట జెన్ కో కాలనీ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున చిరుత కనిపించింది. ఓ ఇంటి ముందు సంచరిస్తూ స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. ఆపై ఇనుప బాక్స్‌లోని కోడిని తినేందుకు ప్రయత్నించింది. ఎంతసేపు ప్రయత్నించినా కోడి చిక్కకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది. దీనికి సంబంధించిన వీడియోను ఆ ఇంటి వారు తమ సెల్ ఫోన్‌లో చిత్రీకరించారు. అనంతరం దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సున్నిపెంట శివారుల్లో తరచుగా చిరుతపులులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. చిరుతల సంచారంతో భయాందోళనలకు గురవుతున్నామని పేర్కొన్నారు. వాటి నుంచి తమను రక్షించాలని అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

# వర్జీనియాలో ఘనంగా
# మినీ మహానాడు



వాషింగ్టన్: అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ ప్రాంతంలోని వర్జీనియాలో మినీ మహానాడును ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా స్థానిక ప్రవాసాంధ్రుల తల్లిదండ్రులు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన, మా తెలుగు తల్లికి గీతాలా పనలతో కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భానుప్రకాష్ మాగులూరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు హాజరయ్యారు.

**ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా సంచలనమే**

గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ తెలుగు నేలపై చెరగని చిరునామా ఎన్టీఆర్. ఆయన ఏ నిర్ణయం తీసుకున్న అది ప్రజాహితం..సంచలనమే. సంక్షేమ రాజ్యాన్ని స్థాపించి సామాజిక న్యాయాన్ని చిత్తశుద్ధితో అమలు చేసిన ఘనత అన్న గారికే దక్కుతుంది. మహిళలకు ఆస్తిలో హక్కునే కాదు..రాజ్యాధికారాన్నీ కట్టబెట్టారు. మే 28 కేవలం ఎన్టీఆర్ పుట్టిన రోజు మాత్రమే కాదు. తెలుగుజాతి ఆత్మగౌరవం మేల్కొన్న రోజు. ఎన్టీఆర్, చంద్రబాబు తర్వాత మూడో తరం నేత నారా లోకేష్ టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భాధ్యతలు స్వీకరించడంతో ఈసారి మహానాడు మరింత ప్రత్యేకతను సంతరించుకోనుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు చర్యలను పాటిస్తూ మహానాడును దేశానికే ఆదర్శవంతంగా తెదేపా అధిష్ఠానం నిర్వహించనుందని స్పష్టం చేశారు.

**ప్రజలే దేవుళ్లు... ఇదే ఎన్టీఆర్ సిద్ధాంతం**

భాను మాగులూరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని విశ్వసించిన ఎన్టీఆర్ పాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేశారు. చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా విస్తరింప చేశారు. లోకేష్ కొత్త తరం నాయకత్వంతో మరింత ఆధునిక దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. యశస్వి బొద్దులూరి మాట్లాడుతూ తెలుగునేల ఉన్నంతవరకూ ఎన్టీఆర్ చిరస్మరణీయుడు. కళారంగాన్ని, సేవారంగానికి పునాదిగా మలచుకుని తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సాయి బొల్లినేని మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ స్ఫూర్తి నాలుగున్నర దశాబ్దాలుగా తెలుగు దేశం కార్యకర్తల గుండెల్లో గూడుకట్టుకుందని, ఈనాటి లక్షలాది తెలుగువారి ఉన్నతికి, సాంకేతిక ప్రగతికి చంద్రబాబు దార్శనికతే కారణమన్నారు. చంద్రమోహన్ బేవర, రామ్‌ప్రసాద్ మైనేని మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుజాతికి ఆరాధ్య దైవంగా ఎప్పటికీ పేదల, మహిళల గుండెల్లో మిగిలిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే సత్యనారాయణ, జానకిరామ్ భోగినేని, రమేష్ అవిర్నేని, కిషోర్ కంచెర్ల, పయ్యావుల చక్రవర్తి, సుశాంత్ మన్నే, ఫణి యలమంచిలి, అరుణ్ నాగ, రాజేష్ అడివి, మురళి బచ్చు, బాబు వేమన, సామినేని వెంకటేశ్వరరావు, సీతారామారావు, గోవర్ధన్, సుబ్బారావు, వెంకటరెడ్డి, చంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.







- ❑ ఉత్సాహంగా పాల్గొన్న ప్రవాసాంధ్రులు
- ❑ తెలుగునేలపై ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారన్న మన్నవ సుబ్బారావు

**మినీ మహానాడులో తీర్మానాలు:**

------------------------

1. ఏపీలో ప్రవాసాంధ్రుల ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతూ తీర్మానించారు.

2. ఆంధ్రప్రదేశ్‌లో యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ఎన్నారై సేవలను వినియోగించుకోవాలని సూచిస్తూ తీర్మానించారు.

3. ఏపీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎన్నారైలు పంపించే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మాచింగ్ గ్రాంట్ కింద గతంలో జన్మభూమి పేరిట నిధులు సమకూర్చేవారు. తిరిగి దాన్ని పునరుద్ధరణకు ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరుతూ తీర్మానించారు.








## కువైట్‌లో ఎమ్మెల్యే షాజహాన్‌కు సత్కారం



కువైట్: స్వర్గీయ ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు కువైట్ విచ్చేసిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కువైట్ ఫర్వాని యా ప్రాంతంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ కువైట్ దేశంలో ఉద్యోగ, వ్యాపారాలు చేసుకుంటూ టీడీపీ కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. కువైట్ ఎన్ఆర్ఐ టీడీపీలో విభేదాలు పక్కనబెట్టి పార్టీ కోసం నిరంతరం పనిచేయాలని, అటువంటి నాయకులను తగిన గుర్తింపు, ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని భరోసా ఇచ్చారు. సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్ అధ్యక్షతన ఏపీ టీడీపీ యూత్ కువైట్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు కాదురున్, వెంకట్ బుజ్జి, వెంకట రామరాజు, మొహ్మద్ ఆలీ, ఇమ్రాన్, అజ్మత్, న్యామత్, జావిద్, వేణు రాజు, తిరుపతి రాజు, నాగేంద్ర, సహదేవ, జిలానీబాషా, అనీఫ్, ప్రసాద్, షరీఫ్ శ్రీనివాస్‌రాజు, కువైట్ ఎన్ఆర్ఐ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఖతార్‌లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు సన్మానం




ఖతార్: తెలుగు డయాస్పోరా ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకల సందర్భంగా ఖతార్‌కు వచ్చిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ప్రముఖ వక్త సత్యవాణిలను ఇండియన్ కల్చరల్ సెంటర్ ఘనంగా సత్కరించింది. ఇండియన్ కల్చరల్ సెంటర్ (ఐసీసీ) అధ్యక్షుడు ఏ.పీ.మణికంఠన్ భారతీయ సంప్రదాయ పద్ధతిలో శాలువాలు, జ్ఞాపికలతో ముఖ్యఅతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ ఖతార్ దేశం బ్లాకేడ్ నుంచి యుద్ధ పరిస్థితుల వరకు ఎదుర్కొన్న సంక్షోభాలను ధైర్యంగా అధిగమించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన ఖతార్ అమీరును ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే ఖతార్ భారతీయ సమాజం ఐక్యతను, సేవాభావాన్ని కొనియాడారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ఐసీసీ కమ్యూనిటీ ఇచ్చిన ఈ గౌరవం నా జీవితంలో మరపురాని ఘట్టం అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల మధ్యే జీవిస్తూ సమాజ సేవలో నిమగ్నమై ఉన్న నాయకత్వానికి ఖతార్ భారతీయ సమాజం అందించిన గౌరవం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. ఎన్ఆర్ఐ టీడీపీ ఖతార్ అధ్యక్షుడు గొట్టిపాటి రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. సమాజం కోసం ఆలోచించే నాయకత్వం, సంస్కృతిని కాపాడే వేదికలు, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చే సేవాభావం ఉన్నంతకాలం తెలుగు జాతి గర్వంగా నిలుస్తూనే ఉంటుందని ఈ సభ మరోసారి చాటిచెప్పింది.



# నాట్స్ సాంస్కృతిక సంబరాలు

న్యూజెర్సీ: అమెరికాలో తెలుగు సంస్కృతి గొప్ప తనాన్ని చాటేలా ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ సాంస్కృతిక సంబరాలను ఘనంగా నిర్వహించింది. న్యూజెర్సీ చాప్టర్ ఆధ్వర్యంలో ఫోర్డ్స్ నగరంలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి నేతృత్వంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక సంబరాలు తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి. ప్రవాస తెలుగు వారు భారీ సంఖ్యలో తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఇటీవలే పద్మ పురస్కారాలు వరించిన ప్రముఖ చలనచిత్ర నటుడు మురళీమోహన్, అంత ర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దత్తాత్రేయుడు నోరిలను నాట్స్ నాయకులు కిషోర్ కంచర్ల, శ్రీహరి మండాడి, ప్రశాంత్ పిన్నమనేని, మోహన్‌కృష్ణ మన్నవ, సామ్ మద్దాలి, అరుణ గంటి, రాజ్ అల్లాడ, బిందు యలమంచిలి, టీపీ రావు, శ్యామ్ నాళం, శ్రీనివాస్ మెంట, శ్రీనివాస్ భీమినేని, హరినాథ్ బుంగటావుల, కిరణ్ మందడి, మురళి మేడిచర్ల తదితరులను వేదికపై ఘనంగా సత్కరించారు. మురళీ మోహన్, డాక్టర్ నోరి చేసిన సేవలను నాట్స్ నాయకులు కొనియాడారు.

**నాట్స్ కృషి ప్రశంసనీయం: మురళీమోహన్**

ప్రముఖ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ అమెరికాలో ఉంటున్న తెలుగువారు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నాట్స్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మన తెలుగు మూలాలను ఎప్పటికి మరిచి పోకుండా ఉండాలని సూచించారు. అలాగే తెలుగువారు జీవితంలో ఎదగడానికి కావాల్సిన వ్యక్తిత్వ వికాసం గురించి వివరించారు.

**క్యాన్సర్‌పై అప్రమత్తం: దత్తాత్రేయ**

డాక్టర్ నోరి దత్తాత్రేయ మాట్లాడుతూ క్యాన్సర్‌పై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవగాహన పెంచుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. అలాగే ఎన్టీఆర్ సతీమణి బసవతారకానికి తాను గతంలో చికిత్స చేసిన రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు.

**❑మురళీమోహన్, డాక్టర్ నోరి దత్తాత్రేయలకు ఘన సత్కారం**





ప్రవాసంలో ఉన్న తెలుగు వారందరినీ ఒకే తాటిపైకి తెచ్చి, మన సంస్కృతిని కాపాడుకోవడానికి నాట్స్ నిరంతరం కృషి చేస్తుందని నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల తెలిపారు. భాషే రమ్యం.. సేవే గమ్యం అనే నినాదాన్ని విధానంగా మార్చుకుని నాట్స్ ముందుకు సాగుతుందని తెలిపారు. అమెరికాలో తెలుగు వారి మేలు కోసం నాట్స్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి అన్నారు. అమెరికాలో తన హయాంలో 12 నాట్స్ చాప్టర్లను ప్రారంభించామని తెలిపారు. తెలుగువారికి ఏ కష్టమొచ్చినా నాట్స్ హెల్ప్‌లైన్ ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. గడిచిన రెండేళ్లలో ఇటు అమెరికా, అటు ఇండియాలో నాట్స్ తెలుగు వారికి మరింత చేరువైందని తెలిపారు.

**నాట్స్ 2.0 ద్వారా వారధి**

నాట్స్ మాజీ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని మాట్లాడుతూ నాట్స్ 2.0 ద్వారా నేటి తరానికి.. భావితరానికి ఓ వారధి నిర్మించామని పేర్కొన్నారు. తెలుగు సంస్కృతిని తరతరాల పాటు నిలబెట్టేలా నాట్స్ కృషి చేస్తుందన్నారు. నాట్స్ ఇటీవల కాలంలో క్రమంగా అమెరికాలో అన్ని రాష్ట్రాల్లో విస్తరిస్తున్న తీరు, శ్రీహరి కృషిని ఆయన వివరించారు. నాట్స్ విస్తరణకు శ్రీహరి మందాడి చేసిన కృషిని మోహనకృష్ణ మన్నవ గుర్తు చేశారు. తెలుగువారికి సేవలు అందించడానికి శ్రీహరి మందాడి ఎప్పుడూ ముందుంటాడని పేర్కొన్నారు. ఈ వేదిక ద్వారా పాస్ట్ ప్రెసిడెంట్స్ మోహన్‌కృష్ణ మన్నవ, గంగాధర్ దేసు పాస్ట్ చైర్మన్ సామ్ మద్దాలి, పాస్ట్ చైర్ పర్సన్ అరుణ గంటిని శ్రీహరి, నాట్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

**ఆకట్టుకున్న కార్యక్రమాలు**

నాట్స్ సాంస్కృతిక సంబరాల్లో భాగంగా నిర్వహించిన మాతృదినోత్సవ వేడుకలు, అమ్మల గొప్పతనాన్ని చాటిచెబుతూ అందరి మనసులను కదిలించాయి. మదర్స్ డే సందర్భంగా అమ్మతో అడుగులు కార్యక్రమాన్ని స్వర్ణ గడియారం నృత్య దర్శకత్వంలో 50 మందికి పైగా మదర్, గ్రాండ్ మదర్, గ్రేట్ గ్రాండ్ మదర్స్‌తో చేసిన స్క్రిప్ట హైలైట్‌గా నిలిచింది. అలాగే 'బాలల సంబరాలు', 'తెలుగు అమ్మాయి' పోటీలలో పిల్లలు తమ ప్రతిభాపాటవాలతో అలరించగా విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. ప్రముఖ యువ గాయకులు హర్షిత యార్లగడ్డ, అద్వైత్ బొందుగుల తమ మధురమైన గళంతో ఆలపించిన పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నృత్య మాధవి స్కూల్ ఆఫ్ డాన్స్ డైరెక్టర్ దివ్య ఏలూరి శిష్యురాలు, దివ్యాంజలి డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు- డాన్స్ డైరెక్టర్ శైలజ విశ్వనాథ్ సర్వ చేసిన దుర్గా ఆవిర్భావం అను కూచిపూడి నృత్యం మన నృత్య, సాంస్కృతిక వైభవాన్ని చాటింది.

**తెలుగమ్మాయి పోటీల విజేతలకు బహుమతులు**

2025లో నాట్స్ తెలుగమ్మాయి పోటీల విజేతలకు కూడా ఇదే వేదికపై నాట్స్ నాయకులు బహుమతులు ప్రదానం చేశారు. ఆ పోటీల్లో ముద్దుగుమ్మ పోటీల్లో ప్రథమస్థానంలో విజేతగా నిలిచిన సమిక సుబ్బారావు, రెండో స్థానంలో నిలిచిన దిషిత గండ్లూరి, మూడో స్థానం సంపా దించిన శ్రీవల్లి కోడూరికి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే నాట్స్ కిన్నెర సాని విజేత నిహారిక బవిరిశెట్టి, నాట్స్ కావ్యనాయకి విజేత వాహిని కాళిదాస్‌లకు కూడా బహుమతులు ప్రదానం చేసి నాట్స్ నాయకులు సత్కరించారు. అనంతరం వచ్చిన అతిథులందరికీ విందు ఏర్పాటు చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షాపింగ్ స్టాళ్లు ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ గాయకులు శరత్ చంద్ర, ఇతర స్థానిక, జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా విచ్చేసి శ్రీహరి కృషిని ప్రశంసించారు. ఈ సంబరాలను విజయవంతంలో కీలక పాత్ర పోషించిన బిందు యలమంచిలి, కిరణ్ మందాడిలకు శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శ్రీనివాస్ మెంటా, శ్రీకాంత్ పొనకల, మురళీకృష్ణ మేడిచెర్లకు నాట్స్ నాయకత్వం అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమ నిర్వహణలో విలువైన సేవలను అందించిన నాట్స్ న్యూజెర్సీ చాప్టర్ టీమ్ సభ్యులు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్, ఈసీ, నాట్స్ ఇతర కమిటీలసభ్యులు, జాతీయ, స్థానిక స్పాన్సర్లకు నాట్స్ జాతీయ నాయకత్వం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. దాము గేదెల సన్మానాలకు సమన్వయ సహాయ సహకారాలు అందించారు. శ్రీకాంత్ పొనకాల, స్మిత గాడి వెండార్స్ అండ్ స్పాన్సర్ సెక్షన్స్ పర్యవేక్షించారు. ప్రసాద్ టేకి, శ్రీదేవి జాగర్లమూడి, జతిన్ కొల్లా, ధర్మ ముమ్మడి, ప్రణీత పగిడిమర్రి, అపర్ణ కర్ణ, గాయత్రి చిట్టేటి, శంకర్ జెర్రిపోతుల, కేశవి మద్దిరాల, వైశాలి పొనకల, సుధా టేకి, రాకేష్ వేలూరు, సురేంద్ర పోలేపల్లి తదితరులు ఈ సాంస్కృతిక సంబరాలలో తమవంతు సహకారం అందించారు.

**రాష్ట్రాల నుంచి అతిథులు**

1000 మందికి పైగా ఈ సాంస్కృతిక సంబరాల్లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సాంస్కృతిక సంబరాలకు పలు రాష్ట్రాల నుంచి అతిథులు, డల్లాస్ నుంచి నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ విజయ్ కొండ, డెన్వర్ నుండి నార్త్ ఈస్ట్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ అనుదీప్ ఆర్ల, ఫ్లోరిడా నుండి ఫండ్రైజింగ్ చైర్ ప్రసాద్ ఆరికట్ల, ఫిలడెల్ఫియా నుంచి నాట్స్ వైస్ ప్రెసిడెంట్ హరినాథ్ బుంగటావుల, నాట్స్ జాయింట్ సెక్రటరీ రామ్ కొమ్మనబోయిన, రమణ కుమార్ తదితరులు వచ్చారు.

## నార్త్ కరోలినాలో డీఐజీ కోయ ప్రవీణ్‌కు సన్మానం




నార్త్ కరోలినా: కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్‌కు నార్త్ కరోలినాలోని షార్లెట్లో అభిమానులు ఆత్మీయ సత్కారం నిర్వహిం చారు. షార్లెట్ తెలుగు కుటుంబాలు ఒక ఐపిఎస్ అధికారిని సన్మానించడం ఇదే ప్రథమం. ఇది నార్త్ కరోలినాకు చిరస్మరణీయమైన మైలురాయిగా నిలిచింది. టీఏజీసీఏ, టీటీఏ, తానా, ఎన్ఆర్ఐ టీడీపీ షార్లెట్ సంస్థలు ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. నార్త్ కరోలినాలోని తెలుగు ప్రజలు తనపై చూపిన అభిమానానికి కోయ ప్రవీణ్ ధన్యవాదాలు తెలిపారు.




## లండన్‌లో తాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్



లండన్: యూకేలోని ప్రవాస తెలుగువారి ప్రముఖ సంస్థ 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్' (టీఏఎల్) క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "తాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ 2026" అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది. ఈ క్రీడా పోటీలకు యూకే నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు, మద్దతుదారుల నుంచి ఊహించని స్థాయిలో అద్భుతమైన స్పందన లభించింది. అద్భుతమైన క్రీడా నైపుణ్యం, జట్టుకృషి కమ్యూనిటీ స్ఫూర్తిని ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ టోర్నమెంట్ విజయవంతమైంది. ఈ టోర్నమెంట్‌లో జరిగిన ప్రతి మ్యాచ్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగి బ్యాడ్మింటన్ ప్రేమికులను అలరించింది. లండన్‌లోని తెలుగు కుటుంబాల మధ్య సరికొత్త స్నేహబంధాలను పటిష్టం చేయడానికి, యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు చక్కని వేదికగా నిలిచాయి. పోటీలలో అద్భుత



ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి, పాల్గొన్న ప్రతిఒక్కరికీ 'తాల్' యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేసింది. ఈ క్రీడా ఉత్సవాన్ని ఇంతటి భారీ విజయంగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన ఆటగాళ్లకు, వాలంటీర్లకు, స్పాన్సర్లకు, ఆర్గనైజర్లకు మద్దతుదారులకు 'తాల్ స్పోర్ట్స్' (టీఏఎల్ స్పోర్ట్స్) బృందం కృతజ్ఞతలు తెలిపింది. 2026లో మరిన్ని క్రీడా ఈవెంట్లతో ప్రవాస తెలుగువారి ముందుకు రానున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

# ఏఐ సాయంతో పేలుడు పదార్థాలు



### ఢిల్లీ పేలుళ్ల కేసులో కీలక విషయాలు

ఢిల్లీ: ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై దర్యాప్తు చేస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ ఇటీవల దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో పలు కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో నింది తుడిగా ఉన్న జసీర్ బిలాల్ వనీ బాంబుల (ఐఈడీ) తయారీలో కీలకంగా వ్యవహరించాడని తేలింది. అతడు యూట్యూబ్ వీడియోలు, ఏఐ చాట్‌బాట్స్ సాయంతో మార్కెట్‌లో లభించే సాధారణ వస్తువలతో పేలుడు పదార్థాలను రూపొందించినట్టు అధికారులు గుర్తించారు. భారత్‌ను టార్గెట్ చేసిన అల్‌ఖైదా శాఖకు అనుబంధంగా ఉన్న అల్ ఘజ్వా ఉల్ హింద్ ఉగ్ర గ్రూపులో పేలుడు పదార్థాల తయారీకి జసీర్ కీలకంగా మారినట్టు అధికారులు తమ చార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.

ఎర్రకోట ఘటనలో ఉగ్రవాదులకు పేలుడు పదార్థాల తయారీలో సహ కరించింది జసీర్ అని తేల్చారు. మార్కెట్‌లో లభించే కమర్షియ ల్ వస్తువులతో అతడు భవిష్యత్తు దాడులకు అనువుగా డ్రోన్స్‌కు మార్పులు, ట్రిగరింగ్ వ్యవస్థలను తయారు చేశాడని చెప్పారు. యూట్యూబ్ వీడియోలు, చాట్ జీపీటీ సాయంతో అతడు పేలు డు పదార్థాల రూపకల్పనపై రకరకాల ప్రయోగాలు చేసినట్టు కూడా గుర్తించారు. ఎర్రకోట పేలుడు కేసు నిందితులతో కలిసి అతడు కశ్మీర్ అడవుల్లో తన డిజైన్స్‌ను పరీక్షించినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి అధారాలను కూడా సేకరించారు. ఆన్‌లైన్ ట్యూటోరియల్స్, ఏఐ ఆధారంగా అతడు ఈ నైపుణ్యా లను సాధించాడని చెప్పారు. జనరేటివ్ ఏఐ, ఇతర ఓపెన్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఉగ్రవాదుల చేతుల్లో దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఎంతగా ఉందో ఈ కేసు రుజువు చేస్తోందని కూడా అధికారులు అభిప్రాయపడ్డారు. సాధారణంగా తక్కువ ధరలకు అందుబాటులో ఉండే వస్తువులతోనే నిందితులు ఇంతటి ప్రమాదకర పేలుడు పదార్థాలను రూపొందించారని చార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.

# వీబీ జీరామ్‌జీ చట్టంలో కీలక మార్పులు

### కేంద్రం కొత్త నిబంధనలు

ఢిల్లీ: కొత్త గ్రామీణ ఉపాధి హామీ చట్టం 'వీబీజీ రామ్ జీ' (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్) ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ కొత్త చట్టం జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. ముసాయిదా నిబంధనలపై ప్రజలు, నిపుణుల నుంచి అభిప్రా యాలను జూన్ 21 వరకు స్వీకరించనున్నట్లు కేంద్రం వెల్లడిం చింది. కొత్త విధానం ప్రకారం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర నిధుల కేటాయింపులో కీలక మార్పులు చోటుచేసుకోను న్నాయి. ముఖ్యంగా పెద్ద రాష్ట్రాలు, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ముసాయిదాలో పేర్కొంది. 16వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం జనాభా, తలసరి ఆదాయాన్ని ఆధారంగా తీసుకుని నిధులను పంపిణీ చేయనుంది. ఇందులో తలసరి ఆదాయం తక్కువగా ఉన్న రాష్ట్రాలకు 42.5 శాతం అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం ప్రతిపాదించింది. అలాగే ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో వేతన భారం మొత్తం కేంద్ర ప్రభుత్వం భరించగా, కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుంది. దీంతో రాష్ట్రాలపై కూడా ఆర్థిక బాధ్యత పెరగనుంది. రెండో ఏడాది నుంచి రాష్ట్రాల పనితీరు ఆధారంగానే అదనపు నిధుల కేటాయింపు ఉండనుంది. కూలీలకు సమయానికి వేతనాల చెల్లింపు, సోషల్ ఆడిట్ అమలు, పనుల పూర్తి శాతం వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని రాష్ట్రాల పనితీరును అంచనా వేయనున్నారు. ఈ మార్పులతో గ్రామీణ ఉపాధి పథకాల అమల్లో పారదర్శకత, బాధ్యత పెరుగు తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.



### ఆల్చిప్పల కోసం నదిలో దిగి..

# కర్ణాటకలో ఘోర విషాదం

### ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతి

కర్ణాటక: రాష్ట్రంలోని ఉత్తర కన్నడ జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. చేపల వేట కోసం నదిలోకి వెళ్లిన పడవ బోల్తాపడటంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఉత్తర కన్నడ జిల్లా తత్తెహక్కలు నదిలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఏడుగురు మహిళలు ఉన్నట్లు సమాచారం. మృతిచెందిన వారంతా ఒకే కుటుంబానికి చెందిన సభ్యులని తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన వారి కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. మృతులంతా భట్కల్ తాలూకాకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు. శనివారం రాత్రి భారీ వర్షం కురవడంతో ఆల్చిప్పలు ఎక్కువగా దొరుకుతాయని నదిలో దిగినట్లు చెబుతున్నారు. ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# మళ్లీ పెట్రో వడ్డన

### పెట్రోల్ 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు - సీఎన్‌జీపైనా కేజీకి రూ.1 పెరిగిన ధర




న్యూఢిల్లీ: దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. అంతర్జాతీయ చమురు ధరల పెరుగుదల భారాన్ని ప్రభుత్వ రంగ సంస్థలు వినియోగదారు లకు బదిలీ చేస్తుండడంతో.. శనివారం కూడా పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు 87 పైసల నుంచి 91 పైసల వరకూ పెరిగాయి. దీంతోపాటు సీఎన్‌జీ ధర కూడా కిలోకు రూ.1 చొప్పున పెరిగింది. ఈ నెల 15న ధరల సవరణ మొదలయ్యాక.. తొమ్మిది రోజుల వ్యవధిలో పెట్రో రేట్లు పెంచడం ఇది మూడోసారి. దీంతో వినియోగదారులపై ఒక్కో లీటరుకు దాదాపు రూ.5 అదనపు భారం పడినట్టయింది. సీఎన్‌జీకి ఒక్కో కిలోపై రూ.4 భారం పడింది. తాజాగా పెరిగిన ధరలు శనివారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం హైదరాబాద్‌లో లీటరు పెట్రోలు ధర రూ.112.84, డీజిల్ రూ.100.94కు చేరుకున్నాయి. విజయవాడలో పెట్రోలు ధర లీటరుకు రూ.114.40కి, డీజిల్ లీటరుకు రూ.102.13కి చేరుకున్నాయి. కాగా, క్రిసిల్ నివేదిక ప్రకారం పెట్రోల్ ధరలను రెండోసారి పెంచిన తర్వాత కూడా చమురు కంపెనీలు పెట్రోల్‌పై లీటరుకు రూ.10, డీజిల్‌పై లీటరుకు రూ.13 చొప్పున నష్టపోతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాల్లోనూ చమురు ధరలు 20శాతం నుంచి 100శాతం మధ్యలో పెరిగాయి. కానీ.. భారత్‌లో మాత్రం అన్నిదేశాల కంటే అత్యల్పంగా పెట్రోల్‌పై లీటరుకు 5 శాతం, డీజిల్‌పై 5.3 శాతం మాత్రమే పెంచినట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# 'అన్ని దేశాల్లోనూ మూర్ఖులు ఉంటారు'

**- యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో**
**- జాత్యహంకారంపై రూబియో స్పందన**



ఢిల్లీ: భారతీయులు, భారతీయ అమెరికన్లపై జరుగుతున్న జాత్యహంకార దాడులు, వ్యాఖ్యలపై అమెరికా టాప్ డిప్లొమాట్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచ్చిన ఆయన, న్యూఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో కలిసి నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ విషయమై స్పందించారు. ప్రపంచంలో ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారని, అటువంటి వారు చేసే వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. భారతీయులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న జాత్యహం కార పూరిత వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు రూబియో సమాధాన మిస్తూ ఆన్‌లైన్‌లో లేదా ఇతర చోట్ల కొందరు ఇలాంటి వ్యాఖ్య లు చేస్తుంటారు. ఎందుకంటే ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారు. అమెరికాలోనే కాదు, ఇక్కడ కూడా అలాంటి వారు ఉండవచ్చు. వారు ఎప్పుడూ ఇలాంటి పిచ్చి కామెంట్లు చేస్తూనే ఉంటారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలను మేము చాలా తీవ్రంగా పరిగణిస్తామన్నారు. అమెరికా ఎప్పుడూ అందరినీ సమానంగా ఆహ్వానించే దేశమని, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వల్లనే అమెరికా సంస్కృతి మరింత సుసంపన్నమైందని గుర్తుచేశారు. అమెరికా జీవన విధానంలో కలిసిపోయిన భారతీయులు అభివృద్ధికి ఎంతో సహకరించారని కొనియాడారు.

***కొత్త వీసా నిబంధనలపై స్పష్టత***

అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తున్న వలసదారులు శాశ్వత నివాసం (గ్రీన్ కార్డ్/పర్మనెంట్ రెసిడెన్సీ) కోసం దరఖాస్తు చేసుకోవాలంటే, ముందుగా దేశం విడిచి వెళ్లి విదేశాల నుంచి దరఖాస్తు చేసుకోవాలనే కొత్త యూఎస్ విధానంపై కూడా రూబియో స్పందించారు.

***భారత్‌ను ఉద్దేశించినవి కావు***

ఈ మార్పులు కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని చేసినవి కావని, తమ వలస విధానాన్ని ఆధునీకరించే ప్రక్రియ లో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

***వలసల సంక్షోభం***

గత కొన్ని సంవత్సరాలుగా అమెరికాలోకి దాదాపు 2 కోట్ల మందికి పైగా అక్రమంగా ప్రవేశించారని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకే ఈ సంస్కరణలు తెచ్చామని చెప్పారు. ఎవరు, ఎప్పుడు, ఎంతమంది దేశంలోకి రావాలనే దానిపై వ్యవస్థను క్రమబద్ధీకరిస్తున్నట్లు తెలిపారు.

***భారత్-అమెరికా వ్యూహాత్మక బంధం***

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్, అమెరికాల మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలంగా ఉన్నాయని రూబియో పునరుద్ఘాటించారు. నిన్న రూబియో భారత ప్రధాని నరేంద్ర మోదీతో కూడా భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య వివిధ రంగాలలో జరుగుతున్న ద్వైపాక్షిక సహకారంపై ప్రధానికి వివరించారు. ఈ భేటీ అనంతరం, ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్-అమెరికా కలిసి పనిచేస్తూనే ఉంటాయని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించారు.

# మేజర్ అభిలాష బరాక్‌కు యూఎన్ పురస్కారం




న్యూఢిల్లీ: భారత సైన్యానికి చెందిన మేజర్ అభిలాష బరాక్ ఐక్యరాజ్యసమితి (యూఎన్) 'మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్- 2025' అవార్డుకు ఎంపికయ్యారు. లెబనాన్‌లోని యూఎన్ శాంతి పరిరక్షక మిషన్‌లో కమాండర్‌గా ఆమె చేసిన సేవలకు, అలాగే మహిళలు, బాలికల సాధికారత కోసం చేసిన కృషికి గానూ ఈ పురస్కారం లభించింది. ఐక్యరాజ్యసమితి 2016లో ఈ అవార్డును ప్రారంభించగా, ఇప్పటివరకు ఈ గౌరవాన్ని దక్కించుకున్న మూడో భారతీయ సైనికాధికారిగా మేజర్ అభిలాష నిలిచారు. 2019లో మేజర్ సుమన్ గవానీ (దక్షిణ సూడాన్ మిషన్), 2023లో మేజర్ రాధికా సేన్ (కాంగో మిషన్) ఈ అవార్డును అందుకున్నారు. మేజర్ అభిలాష భారత సైన్యంలోనే తొలి మహిళా కంబాట్ హెలికాప్టర్ పైలట్‌గా చరిత్ర సృష్టించారు.

# అంతర్జాతీయం



# యుద్ధ మేఘాలు తొలగుతున్నాయా?

### కాల్పుల విరమణ ఒప్పందం అంచున ఇరాన్-అమెరికా


నెలల తరబడి నెత్తుటి పోరు తర్వాత, ఇరాన్–అమెరికా మధ్య శాంతి చర్చలు నిర్ణయాత్మక మలుపు తిరిగాయి. ఏ క్షణంలోనైనా అధికారిక ప్రకటన వెలువడే పరిస్థితి నెలకొందని ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. 60 రోజుల కాల్పుల విరమణ ప్రాతిపదికగా రూపొందుతున్న ఈ ముసాయిదా ఒప్పందంలో పలు కీలకాంశాలున్నాయి. హర్మూజ్ జలసంధిని రెండు నెలలపాటు అన్ని దేశాల నౌకలకు అందుబాటులో ఉంచడం, ఇరాన్ అణు కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేయడం, జలసంధిలో అమర్చిన మందుపాతరలను తొలగించడానికి ఇరాన్ అంగీకరించడం –ఇవీ ఒప్పందంలోని ముఖ్యాంశాలు. దీనికి ప్రతిగా అమెరికా ఇరాన్ నౌకాశ్రయాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, ఖతార్ బ్యాంకుల్లో స్తంభింపజేసిన దాదాపు రూ.55 వేల కోట్ల (6 బిలియన్ డాలర్లు) టెహ్రాన్ ఆస్తులను విడుదల చేయనుంది. అంతేకాదు –లెబనాన్‌లో కాల్పుల విరమణ కూడా ఈ ఒప్పందంలో భాగమేనని ఇరాన్ మీడియా సూత్రప్రాయంగా ధృవీకరించింది.

# కీవ్‌పై ‘ఒరెష్నిక్’ అటాక్!

### మూడోసారి నిప్పులు చెరిగిన రష్యా హైపర్‌సోనిక్ క్షిపణి



ఉక్రెయిన్ రాజధాని కీవ్ సమీపంలోని బిలా సెర్క్వా నగరంపై రష్యా ఆదివారం తెల్లవారుజామున డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించింది. ఈ దాడిలో ఇద్దరు అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాలు, నివాస భవనాలు, పాఠశాలలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ దాడిలో రష్యా తన అత్యాధునిక ‘ఒరెష్నిక్’ హైపర్‌సోనిక్ క్షిపణిని మూడోసారి ప్రయోగించింది. నాలుగేళ్ల యుద్ధంలో ఇది కేవలం మూడుసార్లు మాత్రమే ఉపయోగించింది. గంటకు 13,000 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే ఈ క్షిపణి ధ్వని వేగానికి 10 రెట్లు వేగంగా ప్రయాణిస్తుంది. అణు వార్‌హెడ్లను మోసుకెళ్లగల సామర్థ్యం ఉన్న ఈ క్షిపణిని అడ్డుకోగల ఆయుధ వ్యవస్థ ఏదీ ప్రపంచంలో లేదని రష్యా గతంలో ప్రకటించింది. యూరప్ అన్ని దేశాలూ దీని పరిధిలో ఉన్నాయి. 2024 నవంబర్‌లో డినిప్రో నగరంలోని పారిశ్రామిక కేంద్రంపై తొలిసారి ప్రయోగించిన ఈ క్షిపణిని తర్వాత లీవ్ ప్రాంతంపై రెండోసారి ప్రయోగించారు. ఇప్పుడు కీవ్‌పై మూడోసారి దాడి చేయడంతో జెలెన్స్కీ తీవ్రంగా మండిపడ్డారు. సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి మారణాయుధాలను ప్రయోగిస్తున్నారని రష్యాపై ఆగ్రహం వెళ్లగక్కారు.




# శ్వేతసౌధం వద్ద కాల్పుల కలకలం

### నిందితుడు మృతి, ట్రంప్ సురక్షితం

అమెరికా అధ్యక్ష నివాసం శ్వేతసౌధం సమీపంలో ఆదివారం ఒక వ్యక్తి సీక్రెట్ సర్వీస్ చెక్‌పాయింట్ వద్ద కాల్పులు జరిపి భద్రతా బలగాలను ముప్పులో పెట్టాడు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా నిందితుడు తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మొత్తంగా 15నుంచి 30 రౌండ్ల కాల్పులు జరిగాయి. నిందితుని సమీపంలో ఉన్న మరొకరికి స్వల్పంగా గాయాలయ్యాయి. పెన్సిల్వేనియా అవెన్యూ–17వ స్ట్రీట్ కూడలి వద్ద జరిగిన ఈ ఘటన వెంటనే శ్వేతసౌధాన్ని సంపూర్ణ లాక్‌డౌన్‌కు గురిచేసింది. జర్నలిస్టులను ప్రెస్ బ్రీఫింగ్ రూమ్‌లో నిలిపి ఉంచారు. 45 నిమిషాల తనిఖీ తర్వాత లాక్‌డౌన్ ఎత్తివేశారు. ఘటన జరిగిన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ శ్వేతసౌధంలోనే ఉన్నారు. ఆయనకు ఎలాంటి హాని కలగలేదు. ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ ఈ సంఘటన వివరాలను ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించారు. సీక్రెట్ సర్వీస్ సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని నిర్ధారించారు.

# జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి మృత్యుదాడి

### 24 మంది బలి, తమ పనేనన్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ



పాకిస్థాన్‌లోని క్వెట్టా సమీపంలోని చమన్ పాటక్ రైల్వే స్టేషన్ వద్ద ఆదివారం ఉదయం 8 గంటలకు భారీ పేలుడు చోటుచేసుకుంది. జాఫర్ ఎక్స్‌ప్రెస్‌కు అనుబంధంగా నడిచే షటిల్ ప్యాసింజర్ రైలు స్టేషన్ సిగ్నల్ దాటుతున్న సమయంలో పేలుడు పదార్థాలు నింపిన వాహనం బోగీని ఢీకొట్టింది. ఈ దారుణంలో 24మంది ప్రాణాలు కోల్పోయారు. 80 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అధికులు సైనిక జవాన్లు కావడం గమనార్హం. దాడికి పాల్పడింది తామేనని బలోచ్ లిబరేషన్ ఆర్మీ వెంటనే బాధ్యత స్వీకరించింది. క్వెట్టా కంటోన్మెంట్ నుంచి బయలుదేరిన సైనిక సిబ్బంది రైలును ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నామని ఆ సంస్థ ప్రతినిధి జీయాండ్ బలోచ్ ప్రకటించారు. బలోచ్ ప్రజల సంస్కృతి, గుర్తింపు, హక్కులను కాలరాస్తున్న పాక్ సర్కారుపై తమ పోరు కొనసాగుతుందని మహిళా ఆత్మాహుతి దళ సభ్యురాలు షైనాజ్ బలోచ్ వీడియోలో చెప్పింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ చాలా కాలంగా రెబల్ గ్రూపులకు లక్ష్యంగా ఉంది. 2018, 2023 సంవత్సరాల్లో పలుమార్లు దాడులకు గురైంది. 2025 ప్రారంభంలో హైజాక్ అయిన ఈ రైలునుంచి వందల మంది బందీలను భద్రతా బలగాలు విజయవంతంగా రక్షించాయి. పేలుడు స్థలంలో సహాయక చర్యలు సాగుతుండగా, ప్రజలు ఆ ప్రాంతానికి రాకుండా హోం మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# అదిగదిగో.. గుడ్‌న్యూస్!

### భారత పర్యటనలోవున్న రూబియో హామీ..

### ఇరాన్ యురేనియం వదులుకోవడానికి సిద్ధం?



భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం కీలకమైన ప్రకటన చేశారు. “మరికొన్ని గంటల్లో ఇరాన్ విషయంలో శుభవార్త వింటారు” అన్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో కలిసి జరిపిన సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. హర్మూజ్ అంశంలో గత 48 గంటల్లో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. అదే సమయంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.

ఇరాన్ తనవద్ద నిల్వ ఉన్న 60 శాతం శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి సంసిద్ధత తెలిపింది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అంచనాల ప్రకారం ఇరాన్ వద్ద సుమారు 440 కిలోల అత్యున్నతస్థాయి యురేనియం ఉంది. కొద్ది వారాల్లోనే దీన్ని 90 శాతం స్థాయికి శుద్ధిచేసి 10కి పైగా అణు వార్‌హెడ్లు తయారు చేయడానికి వీలవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ నిల్వలు ఇస్ఫహాన్ అణుకేంద్రంలో భూగర్భంలో భద్రపరచినట్లు భావిస్తున్నారు.

అమెరికా–ఇరాన్ మధ్య సయోధ్య కల్పించే దిశగా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ నేతృత్వంలో సాగిన టెహ్రాన్ పర్యటన ఫలప్రదంగా ముగిసిందని పాక్ సైన్యం ప్రకటించింది. ఒప్పందానికి అంగీకరించకుంటే మళ్లీ దాడులు తప్పవని ట్రంప్ హెచ్చరించారు. జైశంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ –సముద్ర వాణిజ్య స్వేచ్ఛకు భారత్ పూర్తిగా కట్టుబడి ఉందని, ఇరు దేశాలమధ్య పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

# మెటాలో ‘మాండరీన్ మోనోపలీ’

### మాజీ ఇంజినీర్ చేసిన సంచలన వెల్లడి



మెటాలో ఇటీవలి లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన మాజీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జెరెమీ బెర్నియర్, సంస్థలో తన అనుభవాలను వివరిస్తూ చేసిన పోస్టు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు కారణమైంది. మెటా యాడ్స్ మరియు ఎంఆర్ఎస్ విభాగాల్లో చైనీయుల ఆధిపత్యం అసాధారణ స్థాయిలో ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారిక సమావేశాల్లో మాత్రమే ఇంగ్లిష్ వాడుతారని, మిగిలిన సమయమంతా మాండరీన్‌లోనే సంభాషించుకుంటారని బెర్నియర్ వెల్లడించారు. భోజనానికి వెళ్లేటప్పుడు కూడా చైనీయులు తమలో తాముగా గ్రూపుగా వెళ్లి తక్కినవారిని తోడురమ్మని అడగరని, ఇది తమకు తీవ్ర ఒంటరితనాన్ని కలిగించిందని చెప్పారు.

చైనాయేతర ఉద్యోగులు తక్కువ సంఖ్యలో ఉన్నా, తాజా లేఆఫ్‌లలో వారినే అధికంగా తొలగించారని ఆరోపించారు. ఈ పోస్టుపై నెటిజన్లు భిన్నంగా స్పందించారు. మాతృభాషలో మాట్లాడుకోవడం మానసిక సౌలభ్యానికే అని ఒకరు వాదిస్తే, మరొకరు దీన్ని హాస్యాస్పద ఆరోపణగా కొట్టిపారేశారు. మెటా సంస్థ మాత్రం ఇంతవరకు ఈ వైరల్ పోస్టుపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు.

# అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్ అరంగేట్రం

## సచిన్ ఎమోషనల్ పోస్ట్




ముంబై: ఐపీఎల్ 2026లో భాగంగా శనివారం లఖ్ నవూ సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌తో యువ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఎల్ఎస్‌జీ జట్టు తరఫున అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఈ క్రమంలో మైదానంలో కుమారుడిని చూసి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ భావోద్వేగానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ ఎమోషనల్ పెట్టారు. ఐపీఎల్ అరంగ్రేటం మ్యాచ్‌లోనే అర్జున్ అద్భుత ప్రదర్శన చేయడంపై సచిన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎక్కువ అవకాశాలు రాకపోయినా ఓపికగా, సానుకూలం గా ఉన్నందుకు అతడిని అభినందించారు. 'బాగా ఆడావు అర్జున్.. ఈ సీజన్ మొత్తం ఎంతో ఓపికగా ఉన్నావు. ఎల్లప్పుడూ నీ సామర్థ్యాన్ని నమ్మి.. నిశ్శబ్దంగా కష్టపడ్డావు. చివరి మ్యాచ్ వరకు అవకాశం కోసం వేచి ఉండాల్సి వచ్చినప్పటికీ సానుకూలంగా ఉండటం నాకు గర్వంగా ఉంది. క్రికెట్ అనేది నైపుణ్యంతో పాటు సహనాన్ని కూడా పరీక్షిస్తుంది. ఈరోజు నీవు ఆ రెండింటినీ అద్భుతంగా నిర్వహించావు. వాస్తవికతను కోల్పోకు, ఎప్పటిలాగే ఆటను ప్రేమించడం కొనసాగించు. నిన్ను ఎల్లప్పుడు ప్రేమిస్తూనే ఉంటాను' అంటూ సచిన్ ఎమోషనల్ పోస్ట్ చేశారు. ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎల్ఎస్‌జీ నిష్క్రమించడంతో, సీజన్ లో వారి చివరి లీగ్ మ్యాచ్‌లో అర్జున్‌కు అరంగేట్రం చేసే అవకా శం లభించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెర్సీతో అర్జున్ టెండూల్కర్ బరిలోకి దిగాడు. 4 ఓవర్లలో 36 రన్స్ ఇచ్చి ఓ కీలక వికెట్ పడగొట్టాడు. అంతకు ముందు బ్యాటింగ్‌లోనూ ఆఖరి ఓవర్లలో క్రీజులోకి వచ్చి 5 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

# ఆ ఇద్దరి సరసన శ్రేయస్ అయ్యర్




పంజాబ్: ఐపీఎల్ 2026లో భాగంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన కీలక పోరులో పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(101*) అజేయ శతకంతో చెలరేగి జట్టుకు విజయాన్ని అందించాడు. దీంతో పంజాబ్ ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ అరుదైన ఘనతను సాధించాడు. ఈ క్రమంలో స్టార్ ప్లేయర్లు కోహ్లీ, సెహ్వాగ్ సరసన నిలిచాడు. లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ 51 బంతుల్లో అజేయంగా 101 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. అయితే ఐపీఎల్ చరిత్రలో ఛేదనలో శతకం చేసిన నాలుగో కెప్టెన్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. ఈ జాబి తాలో స్టార్ ప్లేయర్లు సెహ్వాగ్, కోహ్లీ, సంజు శాంసన్ ఉన్నారు. సెహ్వాగ్ 2011లో డెక్కన్ ఛార్జర్స్‌పై 119 పరుగులు, కోహ్లీ 2016లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్‌పై అజేయంగా 108

### ఐపీఎల్‌లో అరుదైన ఫీట్

పరుగులు, సంజు శాంసన్ 2021లో పంజాబ్‌పైనే 119 పరుగు లు చేసి ఈ జాబితాలో నిలిచారు.

**మరో మైలురాయి**

ఇదే మ్యాచ్‌లో అయ్యర్ మరో మైలురాయిని కూడా అందు కున్నాడు. టీ20 క్రికెట్‌లో 7 వేల పరుగులు పూర్తి చేశాడు. ఇప్పటివరకు 254 టీ20 మ్యాచ్‌ల్లో 7,076 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 48 అర్ధ శతకాలు ఉన్నాయి. ఈ సీజన్‌లో అయ్యర్ అద్భుత ఫామ్ కొనసాగిస్తున్నాడు. 13 ఇన్నింగ్స్ ల్లో 498 పరుగులు చేశాడు. పంజాబ్ తరఫున ఇప్పటివరకు 31 మ్యాచ్‌ల్లో 1,102 పరుగులు సాధించాడు. కాగా లఖ్‌నవూపై విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో మళ్లీ నాలుగో స్థానానికి చేరుకుంది. ప్లే ఆఫ్స్ అవకాశాలు మాత్రం ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉన్నాయి.

### ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారి..

# పంజాబ్ ఓపెనర్ అరుదైన ఘనత




పంజాబ్: ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ ఆరు ఓటములు తర్వాత ఎట్టకేలకు ఏడో విజయాన్ని నమోదు చేసింది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి.. ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో రెండు వేర్వేరు సీజన్లలో 500కు పైగా పరుగులు చేసిన తొలి అన్‌క్యాప్‌డ్ భారత ఆటగాడిగా నిలిచాడు.

ఈ మ్యాచ్‌లో ప్రభ్‌సిమ్రన్ కేవలం 39 బంతుల్లో 69 పరుగులు చేసి జట్టుకు శుభారంభాన్ని అందించాడు. మరో ఓపె నర్ ప్రియాంశ్ ఆర్య(0) మరోసారి విఫలమయ్యాడు. అయినప్ప టికీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(101)తో కలిసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో ఈ సీజన్‌లో కూడా ప్రభ్‌సిమ్రన్ 500 పరుగుల మార్క్‌ను దాటాడు. గత సీజన్‌లో 549 పరు గులు చేసిన అతడు.. ఇప్పుడు వరుసగా రెండోసారి 500కు పైగా పరుగులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. జోష్ ఇంగ్లిస్ 44 బంతుల్లో 72 పరుగులతో రాణించగా, అబ్దుల్ సమద్ 37 పరుగులతో దూకుడుగా ఆడాడు. పంజాబ్ బౌలర్లలో చాహల్, యాన్సెన్ తలో రెండు వికెట్లు తీశారు. అనంతరం 197 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ దూకుడుగా ఆడింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అజేయ శతకంతో (51 బంతుల్లో 101*) జట్టును విజయ తీరాలకు చేర్చాడు. ప్రభ్‌సిమ్రన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు ఏడు వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని అందించాడు. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో 15 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకుంది.

# ఫాస్టెస్ మ్యాన్ గుర్విందర్


### 100 మీ. రేసులో నయా రికార్డు

### 400 మీ.లో విశాల్ సంచలనం

### ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్




రాంచీ: ఫెడరేషన్ కప్ జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపి యన్‌షిప్ 100 మీటర్ల స్ప్రింట్‌లో గుర్విందర్ సింగ్, 400 మీటర్లలో విశాల్ టీకే సంచలన ప్రదర్శనతో భళా అనిపించారు. 100 మీ. పరుగులో శుక్రవారం తొలి రోజు..గుర్విందర్ సింగ్, అనిమేష్ కుజూర్ పోటీపడి ఒకరి రికార్డు మరొకరు బద్దలుగొట్టిన నేపథ్యంలో శనివారం నాటి ఫైనల్ హోరాహోరీగా సాగుతుందని భావించారు. కానీ 25 ఏళ్ల గుర్విందర్ సింగ్ 10.09 సెకన్లలోనే గమ్యం చేరి చరిత్ర సృష్టించాడు. దాంతో శుక్రవారంనాటి సెమీఫైనల్లో 10.15 సె.లో అనిమేష్ కుజూర్ నమోదు చేసిన గత జాతీయ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. ఇంకా..10.10 సె.లలోపే రేస్‌ను పూర్తి చేసిన తొలి భారత అథ్లెట్‌గా గుర్విందర్ రికార్డు నెలకొల్పాడు. గుర్విందర్ తాజా టైమింగ్ ఆసియాలో రెండో అత్యుత్తమం. అనిమేష్ (10.20సె.), ప్రణవ్ గౌరవ్ (10.29 సె) 2,3 స్థానాల్లో నిలిచారు. ఈ ప్రదర్శనతో కామన్వెల్త్ క్రీడల టైమింగ్ 10.16 సె.లను కూడా గుర్విందర్ అధిగమించాడు.




**విశాల్ 45 సెకన్ల లోపే..**

400 మీటర్ల పరుగులో విశాల్ 44.98 సెకన్ల కొత్త జాతీయ రికార్డుతో రేస్‌ను పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచాడు. ఈక్రమంలో గతేడాది ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్ లో 45.12 సె.లతో తానే నమోదు చేసిన జాతీయ రికార్డును తిరగరాశాడు. విశాల్ తాజా టైమింగ్ ఈ సీజన్‌లో ఆసియాలోనే అత్యుత్తమం కావడం విశేషం.

# ప్లేఆఫ్ రేసులో పంజాబ్




లఖ్‌నవూ: ఎట్టకేలకు పంజాబ్ కింగ్స్ ఊపిరిపీల్చుకుంది. లీగ్ తొలి దశలో అందరికంటే ముందు దూసుకెళ్లిన ఈ జట్టు వరుసగా ఆరు పరాజయాలతో డీలా పడింది. ఇక ప్లేఆఫ్స్‌పై ఆశలు పెట్టుకోవాలంటే తమ ఆఖరి మ్యాచ్‌లో కచ్చితంగా గెలిచి తీరాల్సిన వేళ పంజాబ్ అదరగొట్టింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (51 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 101 నాటౌట్) అద్భుత సెంచరీతో తమ జట్టును రేసులో నిలిపాడు. శనివారం లఖ్‌న వూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ 7 వికెట్లతో నెగ్గింది. దీంతో 15 పాయింట్లతో లీగ్ దశను ముగించింది. మ్యాచ్‌లో ముందుగా లఖ్‌నవూ 20 ఓవర్లలో 6 వికెట్లకు 196 పరుగులు చేసింది. ఇంగ్లిస్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 72), ఆయుష్ బదోని (18 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 43), అబ్దుల్ సమద్ (20 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 నాటౌట్) రాణించారు. చాహల్, యాన్సెన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో పంజాబ్ 18 ఓవర్లలో 3 వికెట్లకు 200 పరుగులు చేసి గెలిచింది. ప్రభ్‌సిమ్రన్ (39 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 69) అర్ధసెంచరీ సాధించాడు. షమి 2 వికెట్లు తీశాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా శ్రేయస్ నిలిచాడు.

చైతన్య రథం
సినిమా
సోమవారం 25 మే 2026 XI

# ‘హల్లల్లల్లో’తో రక్షితకు కొత్త ఇమేజ్




‘హల్లల్లల్లో’ అంటూ గమ్మత్తైన గాత్రంతో సంగీత ప్రియుల్ని ఉర్రూతలూగిస్తున్నారు గాయని రక్షితా సురేశ్. రామ్‌చరణ్ హీరోగా తెరకెక్కిన ‘పెద్ది’లోని ప్రత్యేక గీతమిది. ఆదివారం ఉదయం విడుదలైన సాంగ్ సోషల్ మీడియాలో రీ సౌండ్ చేస్తోంది. మరి, రక్షిత ఇంతకుముందు తెలుగులో ఏయే పాటలు పాడారో తెలుసా..? బాల్యంలోనే సంగీతంపై ఆసక్తి కలిగిన రక్షిత.. కర్ణాటక సంగీతం, హిందూస్థానీ శాస్త్రీయ సంగీతంతోపాటు లైట్ మ్యూజిక్‌లో శిక్షణ పొందారు. కన్నడలో ‘రిథమ్ తదీమ్’, ‘లిటిల్ స్టార్ సింగర్-2009’ టైటిల్ గెలిచిన ఆమె.. తమిళంలో ‘సూపర్ సింగర్-6’ ఫస్ట్ రన్నరప్‌గా నిలిచారు.

**తెలుగు పాటతో మొదలైన ప్రయాణం..**

మైసూరు (కర్ణాటక)కు చెందిన రక్షిత సినీ ప్రయాణం తెలుగు పాటతోనే ప్రారంభమైంది. గాయనిగా ఆమెను ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా చిత్ర పరిశ్రమకు పరిచయం చేయడం విశేషం. ‘ఎవడే సుబ్రహ్మణ్యం’ (2015)లోని ‘చల్లగాలి తాకుతున్న మేఘమైనదీ మనసిలా’ అనే గీతంతో తొలి ప్రయత్నంలోనే శ్రోతల హృదయాల్ని హత్తుకున్నారు రక్షిత. ‘లవ్ స్టోరీ’లోని ముత్యాల చెమ్మచెక్క పాటతో తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించారు. పలు డబ్బింగ్ సినిమాల్లోని పాటలతోనూ తెలుగు ఆడియన్స్‌ను అలరించారు. ‘జవాన్’లోని ‘నాట్ రామయ్యా వస్తావయ్యా’, ‘ది లెజెండ్’లోని ‘తొలి తొలి ఆశల ఊసులే’ తెలుగు వెర్షన్లతో మెప్పించారు. హిప్ హాప్ తమిళ, జీవీ ప్రకాశ్‌కుమార్, యువన్ శంకర్‌రాజా తదితర మ్యూజిక్ డైరెక్టర్లతోనూ ఆమె వర్క్ చేశారు.

ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. ఎక్కువగా ఆయన సంగీత దర్శకత్వంలోనే పాటలు పాడారు. ‘మిమీ’తో మొదలైందీ కాంబినేషన్. రెహమాన్ సంగీతం అందించిన ‘లైఫ్ ఆఫ్ ముత్తు’, ‘కోబ్రా’, ‘పొన్నియిన్ సెల్వన్’, ‘పొన్నియిన్ సెల్వన్-2’, ‘మామన్నన్’, ‘ఆడు జీవితం’, ‘థగ్లైఫ్’ తదితర చిత్రాల్లో రక్షిత తన గాత్రంతో ఆకట్టుకున్నారు. రెహమాన్ కాన్సర్ట్‌ల్లోనూ ఆమె సందడి చేస్తుంటారు. ఉత్తరాంధ్ర యాసతో కూడిన ‘హల్లల్లల్లో’ పాట.. తనశైలికి పూర్తి భిన్నమైనా అదరగొట్టారు.

# ‘ఎపిక్’ నెక్స్ట్ సాంగ్‌కి టైం ఫిక్స్..




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో హీరోయిన్స్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కలయికలో దర్శకుడు ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ యూత్ ఫుల్ రొమాంటిక్ డ్రామా ‘ఎపిక్’. తన ఓటీటీ హిట్ సిరీస్ 90స్ బయోపిక్‌కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమా టీజర్, పాటలు ఆడియెన్స్‌ని అలరించాయి. మేకర్స్ ఫైనల్‌గా రెండో సాంగ్‌పై అప్డేట్ అందించారు. దీంతో ఎపిక్ చిత్రంనుంచి రెండో పాట మే 26 ఉదయం 11 గంటల 8 నిమిషాలకి రిలీజ్ చేస్తున్నట్టుగా రివీల్ చేశారు. ఇక దీనిపై విడుదల చేసిన పోస్టర్‌లో లీడ్ జంట ఓ బీచ్ దగ్గర క్లోజ్‌గా నడుస్తూ తమ కెమిస్ట్రీ కనబరుస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు హీశం అబ్దుల్ వాహాబ్ అందించిన సాంగ్‌కి స్కోర్‌కి ఆల్రెడీ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక రెండో సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు. రిలీజ్ డేట్‌పై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# ‘జన నాయగన్’ ఫ్యాన్స్‌కి ఫీస్ట్



ఇళయ దళపతి, తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే ‘జన నాయగన్’. పూజా హెగ్దే హీరోయిన్‌గా దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ సాలిడ్ చిత్రం టాలీవుడ్ సూపర్ హిట్ భగవంత్ కేసరికి రీమేక్‌గా తీశారు. అయితే ఈ చిత్రం విడుదల అనేక మలుపులు తిరిగితే ఎట్టకేలకి విజయ్ సీఎం అయ్యాకే రిలీజ్ అవ్వాలని రాసుందేమో ఫైనల్‌గా తాను సీఎంగా మారిన తర్వాతే థియేటర్స్‌లో విడుదలకి సిద్ధం అయ్యింది. అయితే లేటెస్ట్ బజ్ ప్రకారం ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ అది కూడా విజయ్ అభిమానులకి ఫీస్ట్ ఇచ్చే సీజన్‌లో లాక్ అయినట్టు తెలుస్తుంది. ఈ జూన్ 22న విజయ్ పుట్టినరోజు. అయితే జూన్ 19న గ్రాండ్‌గా సినిమా థియేటర్స్‌లో విడుదల కానున్నట్టుగా ఇప్పుడు తెలుస్తుంది. ఆల్రెడీ డిస్ట్రిక్ట్‌వంటి ఆన్లైన్ టికెట్ బుకింగ్ యాప్స్‌లో డేట్ వచ్చేసింది. సో దీనిపై అఫీషియల్ క్లారిటీ కోసం అంతా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మమిత బైజు కూడా కీలక పాత్రలో నటిస్తుండగా అనిరుద్ సంగీతం అందించాడు. అలాగే కేవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మాణం వహించారు.

# ‘మా ఇంటి బంగారం’ ట్రైలర్ రెడీ

సమంత లీడ్ రోల్‌లో నటిస్తున్న లేటెస్ట్ చిత్రం ‘మా ఇంటి బంగారం’. ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలో విడుదల కావడానికి సిద్ధమవుతోంది. కాగా చిత్రంపై ఉన్న ఆసక్తిని మరింత పెంచుతూ, చిత్ర నిర్మాతలు ఇప్పుడు ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లోని ప్రఖ్యాత పీసీఎక్స్ స్క్రీన్‌పై ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. చిత్ర బృందం సమక్షంలో నేటి సాయంత్రం 4:30 గంటలకు ట్రైలర్ విడుదల కానుంది. సినిమాను దర్శకురాలు నందిని రెడ్డి డైరెక్ట్ చేస్తుండటంతో ప్రేక్షకుల్లో ఈ మూవీపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్ బాగా ఆకట్టుకుంది. పట్టుచీర కట్టుకున్న సమంత, తన చేతిలో తుపాకీ పట్టుకుని యాంగ్రీగా కనిపించి ఆకట్టుకుంది. ఇక ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.



# రౌడీ జనార్ధన స్పెషల్ సాంగ్‌లో ప్రీతి



విజయ్ దేవరకొండ, రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘రౌడీ జనార్ధన’. ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో సినిమాను నిర్మిస్తుండగా.. క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ హల్‌చల్ చేస్తోంది. సినిమాలో మాస్ ఆడియన్స్‌ను ఊపేసే ఒక అదిరిపోయే స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. దర్శకుడు రవి కిరణ్ ఈ పాట కోసం ఒక పవర్‌ఫుల్ సిచ్యుయేషన్ సిద్ధం చేయగా, అందులో విజయ్ పక్కన స్టెప్పులేసేందుకు ‘కన్నప్ప’ ఫేమ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించినట్ట తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు నడుస్తున్నాయని, అంతా అనుకూలిస్తే రౌడీ హీరోతో కలిసి ప్రీతి ముకుందన్ మాస్ డ్యాన్స్‌తో థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని అంటున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెంచే మరో క్రేజీ అప్‌డేట్ ఏంటంటే.. టాలీవుడ్ యాంగ్రీ మ్యాన్, సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో ఒక అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్‌ను మునుపెన్నడూ చూడని విధంగా, ఎంతో వైవిధ్యంగా డిజైన్ చేశారట. ముఖ్యంగా రాజశేఖర్ సరికొత్త లుక్ ఈ సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ టాక్. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓవైపు ‘రణబాలి’ సినిమా చేస్తూనే, మరోవైపు ‘రౌడీ జనార్ధన’ చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని విజయ్ దేవరకొండ పూర్తి కసిగా ఉన్నాడు.